# భూ బ్యాంకుపై సర్కార్ ఫోకస్

మొదటి పేజి తరువాయి

వివరాల సేకరణలో అధికారులు

ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు చేస్తున్న సమీపంలోని మండలాల్లో భూ బ్యాంకును సిద్ధం చేసే పనిలో అధికారులు తలమునకలయ్యారు. యాచారం, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి తదితర మండలాల్లో భూ బ్యాంకును సిద్ధం చేస్తున్నారు. ఆయా మండలాల్లో 250 ఎకరాలున్న గ్రామాలు, సర్వే నంబర్లను గుర్తిస్తున్నారు. ఎంత మంది అసైన్డ్ రైతులున్నారు.. కబ్జాలో ఉన్న వారెందరు.. ఆ భూములు చదునుగా ఉన్నాయా.. గుట్టలు, రాళ్లు, రప్పలతో ఉన్నాయా అనే విషయాలపై గూగుల్ మ్యాప్‌లతో నివేదిక సిద్ధం చేస్తున్నారు. చెరువులు, కుంటలున్నాయా.. సాగుకు యోగ్యమైనది ఎంత అనే విషయాలపై భూములను పరిశీలిస్తున్నారు.

గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో..

ప్రభుత్వం ఫోర్త్‌సిటీని నిర్మించే విషయంలో ప్రపంచ స్థాయిలో పెట్టుబడిదారులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కందుకూరు మండల పరిధిలోని మీరాఖాన్‌పేటలో వచ్చే నెల 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఏర్పాటుకు అడిగిన వెంటనే కావాల్సిన భూమిని అప్పగించేందుకు అధికార యంత్రాంగం భూ బ్యాంకును సిద్ధం చేస్తోంది. యాచారం మండల పరిధిలోని యాచారం, మొండిగౌరెల్లి, చింతుల్ల, చింతపట్ల, నల్లవెల్లి, తక్కళ్లపల్లి, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములున్నట్లు గుర్తించారు. మంచాల, కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో వందలాది ఎకరాలున్నట్లు లెక్కలు వేశారు. భూ బ్యాంకు సిద్ధంపై ఓ రెవెన్యూ అధికారిని 'సాక్షి' సంప్రదించగా నిజమేనని తెలియజేశారు. మరోవైపు భూ బ్యాంకు కోసం అధికార యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెడుతుండటంతో ఆయా గ్రామాల్లోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జీవనోపాధి పొందే భూములను సేకరిస్తే బతికేది ఎలా అని ఆందోళన చెందుతున్నారు.

# గంగా నదిలానే
## బీజేపీ విజయం కూడా..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మోదీ పాల్గొన్నారు. పార్టీ ఆఫీసుకు వచ్చిన మోదీకి కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అగ్రనేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ మోదీని గజమాలతో సత్కరించారు. అనంతరం నరేంద్ర మోదీ పార్టీ నేతలు, కార్యర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్యకర్తలే బీజేపీకి బలమని పేర్కొన్నారు. 'మీ ఆశలే నా ఆశయాలు, మీ కలలే నాకు స్ఫూర్తి, పార్టీకి మీరే బలం' అంటూ కార్యకర్తలపై పొగడ్తల వర్షం కురిపించారు. బీహార్ లో బీజేపీ సంచలన విజయానికి కార్యకర్తల నిర్విరామ కృషే కారణమన్నారు. గంగా నది బీహార్ నుంచి బెంగాల్ కు ప్రవహిస్తుందని, బీహార్ లో బీజేపీ విజయం బెంగాల్ లో పార్టీ విజయానికి మార్గం చూపుతోందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్క బెంగాల్ మాత్రమే కాదు, ఈ విజయం దక్షిణాది రాష్ట్రాల్లోనూ పార్టీని విజయతీరాలకు చేర్చేలా కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని మోదీ చెప్పారు. బీహార్ లో జంగిల్ రాజ్ పాలనను అంతమొందించినట్లే పశ్చిమ బెంగాల్ లోనూ జంగిల్ రాజ్ ను తరిమికొట్టాలని అక్కడి బీజేపీ కార్యకర్తలకు మోదీ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇప్పటి నుంచే రంగంలోకి దిగాలని పార్టీ కార్యకర్తలకు మోదీ సూచించారు.

# అది మాకు గుణపాఠం

మొదటి పేజి తరువాయి

కూటమి ఓటమిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గాను ఎన్డీఏ కూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. మరోవైపు, అధికారమే లక్ష్యంగా బరిలోకి దిగిన మహాఘట్‌బంధన్ కేవలం 34 సీట్లకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "బీహార్‌లో విజయం సాధించిన నితీశ్ కుమార్‌కు అభినందనలు. గట్టిగా పోరాడిన తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను. ఎన్నికల ఫలితాలు అనేవి సంక్షేమ పథకాలు, సరైన పొత్తులు, రాజకీయ సందేశంపై ఆధారపడి ఉంటాయి. ఈ ఫలితాలు ఇండియా కూటమికి ఒక పాఠం. దీని నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి" అని స్టాలిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన నేతలు ఉన్నారని, సవాళ్లను అధిగమించే వ్యూహాలను వారు రచిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఎన్నికల సంఘం (ఈసీ) పనితీరుపై స్టాలిన్ విమర్శలు గుప్పించారు. ఈసీపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని, దాని ప్రతిష్ట దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. జాతీయ రాజకీయాల్లో స్టాలిన్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# షాకిచ్చిన ఉప ఫలితాలు

న్యూఢిల్లీ: వివిధ రాష్ట్రాల్లోని 8 నియోజకవర్గాలకు ఈనెల 11వ తేదీన జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగింటిని అధికార పక్షాలు దక్కించుకున్నాయి. బీజేపీ పాలిత రాజస్తాన్‌లో కాంగ్రెస్ ఒక సీటును గెలుచుకోగా, జమ్మూకశ్మీర్‌లోని బుద్గాం స్థానం అధికార నేషనల్ కాన్ఫరెన్స్ మొట్టమొదటిసారిగా ఓటమి పాలైంది. ఇక్కడ పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ(పీడీపీ)అభ్యర్థి విజయం సాధించారు. జమ్మూకశ్మీర్‌లోని నగ్రోటా సీటును బీజేపీ నిలబెట్టుకుంది. మిజోరంలో ప్రధాన ప్రతిపక్షం మిజో నేషనల్ ఫ్రంట్(ఎంఎన్ఎఫ్) డంపా సీటును, పంజాబ్‌లోని తరన్‌తరన్ స్థానాన్ని ఆప్, జార?ండ్‌లోని ఘట్‌శిలా స్థానాన్ని జేఎంఎం నిలబెట్టుకున్నాయి. అదేవిధంగా, తెలంగాణలోని జుబ్లీహిల్స్ స్థానాన్ని బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ దక్కించుకుంది. ఒడిశాలోని నౌపడ స్థానాన్ని బీజేపీ భారీ మెజార్టీతో తిరిగి గెలుచుకుంది. ఉప ఎన్నిక ఫలితాలపై ప్రధాని మోదీ స్పందించారు. బీజేపీ అభ్యర్థులకు విజయం అందించిన జమ్మూకశ్మీర్‌లోని నగ్రటా, ఒడిశాలోని నౌపడ నియోజకవర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ఎమ్మెల్యేలైన దేవయాని రాణా, ధొలాకియాలను ఆయన అభినందించారు. వీరి గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు ఎక్స్‌లో ధన్యవాదాలు తెలిపారు.

కంచుకోటలో ఎన్సీ ఓటమి

బుద్గాం నియోజకవర్గం అబ్దుల్లాల కుటుంబానికి కంచుకోటగా ఉంది. గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ) అగ్రనేత ఒమర్ అబ్దుల్లా బుద్గాంతోపాటు గందేర్‌బల్ స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం, సీఎం అయ్యాక బుద్గాంకు రాజీనామా చేశారు. దీంతో, 11న ఉప ఎన్నిక జరిగింది. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఇక్కడ ప్రతిపక్ష పీడీపీ అభ్యర్థి ఆగా సయ్యద్ ముంతజీర్ విజయం సాధించారు. ఎన్సీ అభ్యర్థి ఆగా సయ్యద్ మెహ్మూద్‌పై ముంతజీర్ 4,478 ఓట్ల తేడాతో గెలుపొంది రికార్డు నెలకొల్పారు. 1957లో మొదటిసారిగా ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఓటమి ఎరుగని ఎన్సీకి మొట్టమొదటి పరాజయమిది.

డిపాజిట్ కోల్పోయిన ఎన్సీ

జమ్మూకశ్మీర్‌లోని నగ్రోటా స్థానాన్ని బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా గెలుచుకున్నారు. జమ్మూకశ్మీర్ నేషనల్ పాంథర్స్ పార్టీ(జేకేఎన్‌పీపీ)కి చెందిన హర్‌ష్ దేవ్ సింగ్‌పై 24,647 ఓట్ల తేడాతో దేవయాని గెలిచారు. ఇక్కడ నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిని షమీమ్ బేగం డిపాజిట్ కోల్పోయారు. ఆమెకు కేవలం 10,872 ఓట్లు మాత్రమే దక్కాయి. దివంగత ఎమ్మెల్యే దేవేందర్ సింగ్ రాణా కుమార్తె దేవయాని. దేవేందర్ మరణంతో ఉప ఎన్నిక జరిగింది.

నౌపడలో బీజేపీ భారీ మెజార్టీ

ఒడిశాలోని నౌపడ స్థానాన్ని బీజేపీ అభ్యర్థి జే ధొలాకియా గెలుచుకున్నారు. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్‌కు చెందిన ఘాసీ రామ్ మాఝిపై 83,748 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దివంగత బీజేడీ ఎమ్మెల్యే రాజేంద్ర ధొలాకియా కుమారుడు జె. రాజేంద్ర మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

అధికార పార్టీకి ఎదురుదెబ్బ

రాజస్తాన్‌లో అధికార పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అంటా స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ చేతిలో పరాజయం పాలైంది. బీజేపీ అభ్యర్థి మోర్పాల్ సుమన్‌పై కాంగ్రెస్ నేత ప్రమోద్ జైన్ భయా 15,612 ఓట్ల తేడాతో గెలిచారు. బీజేపీకి చెందిన ఎమ్మెల్యే కన్వర్ లాల్ మీనా ఓ క్రిమినల్ కేసులో దోషిగా తేలడంతో అనర్హత వేటు పడింది. దీంతో, ఇక్కడ ఉప ఎన్నిక జరిగింది.

సీటు నిలుపుకున్న ఆప్

పంజాబ్‌లోని తరన్ తరన్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆప్ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు తన సమీప ప్రత్యర్థి, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన సుఖ్‌వీందర్ కౌర్ రణ్‌ధవాపై 12,091 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆప్ ఎమ్మెల్యే కశ్మీర్ సింగ్ సోహాల్ జూన్‌లో చనిపోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక జరిపారు.

జార్ఖండ్‌లో బీజేపీ ఓటమి

జార్ఖండ్‌లోని ఘట్‌శిలా నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)కు చెందిన సోమేశ్ చంద్ర సోరెన్, సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన బాబూలాల్ సోరెన్‌ను 38,500 ఓట్ల తేడాతో ఓడించారు. జేఎంఎం ఎమ్మెల్యే రాందాస్ సోరెన్ కుమారుడే సోమేశ్. రాందాస్ ఆగస్ట్ 15వ తేదీన హఠాన్మరణం చెందగా ఉప ఎన్నిక చేపట్టారు.

స్వల్ప తేడాతో విజయం

అధికార జొరాం పీపుల్స్ మూవ్‌మెంట్(జెడ్‌పీఎం) అభ్యర్థి వన్‌లాల్ సైలోవా స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆయనపై ఎంఎన్ఎఫ్ అభ్యర్థి ఆర్.లాల్‌థంగ్లియా 562 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఎంఎన్ఎఫ్‌కు చెందిన డంపా శాసనసభ్యుడు లాల్‌రిన్‌ట్లువాంగా సైలో జూలైలో చనిపోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు.

# సీఐఐ సదస్సు వేదికగా
# ఏపీకి పెట్టుబడుల పంట..

మొదటి పేజి తరువాయి

వీటి ద్వారా సుమారు 6,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తో పాటు రేమాండ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ మైనీ, కార్పొరేట్ డెవలప్‌మెంట్ హెడ్ జతిన్ ఖన్నా పాల్గొన్నారు. రేమాండ్ గ్రూప్.. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ సదస్సులో భాగంగా సీఎం చంద్రబాబు పలు దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఎల్జీ కెమ్, అట్మాస్పియర్ కోర్, ఇఫ్కో, కార్డెలియా క్రూయిజెస్, సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థల అధిపతులతో పాటు న్యూజిలాండ్, జపాన్, మెక్సికో దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరపనున్నారు. సీఎం సమక్షంలో శ్రీసిటీలోని పలు ప్రాజెక్టులతో పాటు మరిన్ని సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదరనున్నాయి.

# నితీశ్‌కు పదోసారి
# సీఎం యోగం..

మొదటి పేజి తరువాయి

ఒకవేళ ఇదే జరిగితే, నితీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రికార్డు సృష్టించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉందని ఎన్డీయే వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో మహిళలు, దళితులు, అత్యంత వెనుకబడిన వర్గాల (ఈబీసీ) ఓట్లు ఎన్డీయే కూటమికి భారీగా పడటంలో నితీశ్ కీలక పాత్ర పోషించారు. దీనికి తోడు కేంద్రంలో బీజేపీ, టీడీపీ తర్వాత 12 మంది ఎంపీలతో జేడీయూ మూడో అతిపెద్ద భాగస్వామ్య పక్షంగా ఉంది. ఈ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో నితీశ్‌ను కాదని బీజేపీ ముందుకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఎల్జేపీ ఎంపీ శాంభవి చౌదరి, 'హమ్' నేత జితన్ రామ్ మాంఝీ వంటి మిత్రపక్ష నేతలు కూడా నితీశ్‌కే మద్దతు తెలుపుతున్నారు. అయితే, నితీశ్ ఐదేళ్ల పూర్తికాలం సీఎంగా కొనసాగుతారా? అనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకున్న బీజేపీ.. ఒకటి, రెండేళ్ల తర్వాత తమ అభ్యర్థిని సీఎం పీఠంపై కూర్చోబెట్టాలని భావించవచ్చని అంచనాలున్నాయి. నితీశ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని కూడా ఒక కారణంగా చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. నితీశ్‌కు 'పల్టూ రామ్' అనే విమర్శలు ఉన్నప్పటికీ, 'సుశాసన్ బాబు'గా ప్రజల్లో ఆదరణ పొందారు. ఇప్పటివరకు 9 సార్లు సీఎంగా ప్రమాణం చేసిన ఆయన, ప్రతిసారీ శాసనమండలి సభ్యుడిగానే (ఎమ్మెల్సీ) ఆ పదవి చేపట్టడం విశేషం.

## కుటుంబానికో పారిశ్రామికవేత్తే లక్ష్యం: మంత్రి లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ల హబ్‌గా, దేశానికి టెక్ రాజధానిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. "కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త" అన్నదే తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 'ఆర్ టిఐహెచ్-వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అంశంపై జరిగిన సదస్సులో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2029 నాటికి రాష్ట్రాన్ని ఇన్నొవేషన్ ఆధారిత వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీని ద్వారా 20,000కు పైగా స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలు సృష్టించడమే ధ్యేయమని వివరించారు. ఇది కేవలం స్టార్టప్‌ల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, విద్యార్థుల నుంచి ప్రభుత్వ శాఖల వరకు అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్‌సెట్ కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ దార్శనికతకు కార్యరూపం ఇచ్చేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులను ఇది ఒకే వేదికపైకి తెస్తుందన్నారు. స్టార్టప్‌లకు ప్రభుత్వమే తొలి కస్టమర్‌గా ఉంటుందని, ప్రభుత్వ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు హ్యాకథాన్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ లక్ష్యాల సాధన కోసమే 'ఏపీ ఇన్నోవేషన్ - స్టార్టప్ పాలసీ 2024'ను ప్రవేశపెట్టినట్టు లోకేశ్ వెల్లడించారు.

### మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ

ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రి లోకేశ్ సమక్షంలో 6 సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) జరిగాయి. ముఖ్యంగా ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, ఏపీ వాగ వంటి ఇతర సంస్థలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ కార్యక్రమంలో ఆర్ టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, టాటా ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పాలసీలు అద్భుతం...
# సీఎం చంద్రబాబును
# ప్రశంసించిన రేమాండ్స్ గ్రూప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు. సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు. గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు. "త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైడ్రాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌కు హైకోర్టు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. మీకు అధికారం ఉంటే, తమకు అంతకంటే ఉన్నతమైన అధికారం ఉందని స్పష్టం చేసింది. కోర్టు అధికారం రుచి చూడాల్సి వస్తుందని, ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందితేనే అందరూ అంగీకరిస్తారని, చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం ముందుకెళ్లాలని హితవు పలికింది. రంగారెడ్డి జిల్లా ఖానామెట్‌లోని తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనులకు సంబంధించి దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో హాజరైన కమిషనర్ రంగనాథ్‌ను ఉద్దేశించి న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. చెరువుల పరిరక్షణ మంచిదే అయినా, అది చట్ట ప్రకారం జరగాలని సూచించారు. వారాంతాల్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 50-100 గజాల స్థలాల్లోని చిన్న నిర్మాణాలను కూల్చివేస్తున్నారని, కోర్టు ఉత్తర్వులు ఆచరణలో ఉల్లంఘనకు గురవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే ఉద్దేశం తమకు లేదని విన్నవించారు. తమ్మిడికుంట ప్రాంతం డంపింగ్ యార్డుగా మారి, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, అందుకే వైద్య వ్యర్థాలు, చెత్తను మాత్రమే తొలగించామని వివరించారు. కోర్టు స్టే ఇచ్చిన వెంటనే పనులు నిలిపివేశామని తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, కోర్టు ఆదేశాల తర్వాత కూడా పనులు కొనసాగించారని, దీనివల్ల భూములు ముంపునకు గురయ్యాయని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# క్షమాపణలు చెప్పినా తగ్గని ట్రంప్..
## బీబీసీపై భారీ దావాకు సిద్ధం

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రముఖ మీడియా సంస్థ బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) మధ్య వివాదం ముదురుతోంది. 2021లో తాను చేసిన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేశారని ఆరోపిస్తూ, బీబీసీపై వచ్చే వారం 5 బిలియన్ డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్ భవనంపై తన మద్దతుదారులు దాడి చేసిన రోజున ట్రంప్ చేసిన ప్రసంగాన్ని బీబీసీ తన డాక్యుమెంటరీలో వక్రీకరించిందని ట్రంప్ న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. డాక్యుమెంటరీని ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పడంతో పాటు ఒక బిలియన్ డాలర్లకు తగ్గకుండా నష్టపరిహారం చెల్లించాలని వారు శుక్రవారాన్ని గడువుగా విధించారు. ఈ డాక్యుమెంటరీ వల్ల తమ క్లయింట్ కీర్తి ప్రతిష్ఠలకు, ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై బీబీసీ స్పందిస్తూ, ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేయడం తప్పుడు నిర్ణయం అని అంగీకరించింది. గురువారం ట్రంప్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా తెలియజేసింది. అయితే, తమపై దావా వేయడానికి ఎలాంటి చట్టపరమైన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. దీనిపై ఫ్లోరిడా పర్యటనకు వెళ్తూ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్, "మేము వారిపై 1 నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఇది జరగవచ్చు. వారు నా నోటి నుంచి వచ్చిన మాటలనే మార్చేశారు. వారే మోసం చేశారని అంగీకరించినప్పుడు నేను దావా వేయక తప్పదు" అని అన్నారు. ఈ విషయంపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ఇంకా మాట్లాడలేదని, ఈ వారాంతంలో ఫోన్ చేసి చర్చిస్తానని ట్రంప్ తెలిపారు. బీబీసీ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ పనోరమాలో ప్రసారం చేసిన ఈ డాక్యుమెంటరీలో ట్రంప్ ప్రసంగంలోని మూడు వేర్వేరు వీడియో భాగాలను కలిపి.. అల్లర్లను ఆయనే రెచ్చగొట్టినట్లుగా చిత్రీకరించారని, ఇది పూర్తిగా అవాస్తవం, పరువు నష్టం కలిగించే చర్య అని ట్రంప్ న్యాయవాదులు వాదిస్తున్నారు.

# ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం
# నా అదృష్టం: పురందేశ్వరి

అమరావతి: ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇటీవల కామన్వెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొని తిరిగి వచ్చిన ఆమె ఈరోజు రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పలు జాతీయ, స్థానిక అంశాలపై స్పందించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. స్థానిక అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. తన కృషి ఫలితంగా కొవ్వూరులో రెండు రైళ్లు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం కల్పించగలిగామని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, మొంథా తుపాను వల్ల కలిగిన నష్టంపై కూడా కేంద్రంతో చర్చించానని ఆమె పేర్కొన్నారు. అనంతరం గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో పురందేశ్వరి సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కర పనులకు సంబంధించిన అంచనాలను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. శాఖాపరమైన విధానాలపై వారికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# జేడీయూ, బీజేపీ కన్నా ఎక్కువ ఓట్లు ఆర్జేడీకే..
# అయినా తప్పని ఓటమి

బీహార్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఓటమి పాలైన విషయం తెలిసిందే. కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో జట్టు కట్టి మహాఘట్ బంధన్ తో ఆర్జేడీ ఈ ఎన్నికలను ఎదుర్కొంది. అయితే, ఫలితాల్లో మాత్రం ఊహకందని రీతిలో కేవలం 35 సీట్లను మాత్రమే గెల్చుకుంది. ఆర్జేడీ సొంతంగా కేవలం 25 సీట్లను మాత్రమే గెల్చుకుంది. పార్టీ చరిత్రలోనే ఇంత తక్కువ సీట్లు గెల్చుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. అయితే, ఈ ఎన్నికల్లో ఆర్జేడీ పార్టీకి ఓట్లేసిన వారి సంఖ్య మిగతా పార్టీలకంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలలోనూ కలిపి మొత్తం పోలైన ఓట్లలో 23 శాతం ఓట్లు ఆర్జేడీ పార్టీకే పడ్డాయని ఎన్నికల సంఘం పేర్కొంది. ఘన విజయం సాధించిన బీజేపీ, జేడీయూ పార్టీలు ఓట్ షేర్ లో మాత్రం వెనుకంజలోనే ఉన్నాయి. బీజేపీకి 20 శాతం ఓట్లు పోలవగా.. సీఎం నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూకు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి..
## ప్రత్యక్షమైన బెట్టింగ్ సైట్!

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు. విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో
## భారీగా నియామకాలు.. 15 వేల పోస్టులకు నోటిఫికేషన్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్వీఎస్)లలో ఖాళీగా ఉన్న దాదాపు 15 వేల పోస్టుల భర్తీకి సీబీఎస్‌ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. టీచింగ్, నాన్ - టీచింగ్ పోస్టుల భర్తీకి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 14 నుంచే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తులకు తుది గడువు డిసెంబర్ 4 గా పేర్కొంది. అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీఎస్), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ సహా లైబ్రేరియన్ వంటి నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ లో 9,126 పోస్టులు, నవోదయ విద్యాలయ సమితిలో మొత్తం 5,841 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది.

అర్హతలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి పీజీ, బి.ఎడ్, బి.లైబ్రరీ సైన్స్, ఎం.కాం, బి.కాం, బి.టెక్/బీఈ, ఏదైనా డిగ్రీ.. పోస్టులకు అనుగుణంగా అర్హతల్లో మార్పులు ఉంటాయి. పూర్తి వివరాలకు అధికారిక నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు తెలిపింది.

వయోపరిమితి: 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు (పోస్టును బట్టి మార్పులు). నిబంధనల మేరకు రిజర్వేషన్ల ప్రకారం సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం: రెండంచెల రాత పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూ, స్టెనోగ్రాఫర్ పోస్టుకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

# హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

మొదటి పేజి తరువాయి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

# జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు శ్రీ ప్రగతి విద్యార్థులు ఎంపిక



**కోట నవంబర్ 17 (శ్రీ చక్ర)** ఐ డీల్ ప్లే అబాకస్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన తమిళనాడు రాష్ట్ర స్థాయి ఆన్లైన్ కాంపిటేషన్ లో శ్రీ ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీ ప్రగతి విద్యా సంస్థల కరెస్పాండంట్ పసుపులేటి.కిషోర్ మాట్లాడుతూ ఫస్ట్ క్లాస్ చదువుచున్న సీ హెచ్. హన్నాహ రాజ్ పాల్ జెడ్ టు బి కేటగిరి లో మొదటి బహుమతి గెలుచుకున్నదని,అదేవిధంగా ఫిఫ్త్ క్లాస్ చదువుచున్న సీ హెచ్ శ్యాంవేల్ రాజ్ పాల్ ఏ వన్ కేటగిరి లో ఫిఫ్త్ ప్రైజ్ సాధించాడని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులు జనవరి 7 వ తేది జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు.అనంతరం శ్రీ ప్రగతి విద్యాసంస్థల అధినేత పసుపులేటి.కిషోర్ ఆయా విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా ద్వాదశి పూజలు



**మంత్రాలయం, నవంబర్ 17,(శ్రీచక్ర) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సోమవారం ద్వాదశి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో మూల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం, సుప్రభాత సేవ, నిర్మల్య అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. అంతకు ముందు శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. మఠం ప్రాకారంలో బంగారు పల్లకి సేవ చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం ఉత్సవ రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు, నవంబర్ 17 (శ్రీచక్ర):** పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా వ్యవస్థను నడిపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. సోమవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న మంజిత్ కాటన్ జిన్నింగ్ ప్రెసింగ్ యూనిట్‌లో సీసీఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులతో, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందిన ఆదేశాల ప్రకారం ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని పత్తి సీసీఐ అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేయకుండా కొనుగోలు చేయాలని సూచించారు.కిసాన్ కపాస్ యాప్ ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌కు సంబంధించి సమయం మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పత్తిలో తేమ శాతం 13 నుండి 14 శాతం తేమ ఉన్నా కూడా పత్తిని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీసీఐ ప్రతినిధులకు సూచించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, నవంబర్ 17. (శ్రీచక్ర):** ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగాలకు సంబంధించి వివిధ ప్రాంతాల ప్రజలు 26 అర్జీలు సమర్పించారు. వాటిని నిశితంగా పరిశీలించిన కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ఆర్ఓ జునైద్, స్వర్ణలత, కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





**కర్నూలు, నవంబర్ 17 (శ్రీచక్ర):** పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా, వేగవంతం గా, నాణ్యతతో అర్జీదారులను సంతృప్తిపరిచేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. సంబంధిత కార్యాలయ హెడ్ అర్జీదారులతో మాట్లాడాలని, ఎండార్స్మెంట్ స్పష్టంగా రాసి అర్జీదారునికి వాట్సప్ చేయాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కొండయ్య, అనూరాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసిన బాధితులు.

## నిర్మాణాన్ని తొలగించండి జిల్లా కలెక్టర్ ఆదేశాలు.



**సంగం. నవంబర్ 17. శ్రీ చక్ర:** సంఘం పంచాయతీ పరిధిలోని పంట కాలవ పై నిర్మాణాలు జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగిచ్చేయాలని ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణం మొదట్లోనే కట్టడాలను తొలగిస్తే తప్ప పూర్తయిన తర్వాత తొలగించడం సాధ్యం కాదని బాధితులంతా కలెక్టర్కు వెల్లడించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ముందు ఇరిగేషన్ అధికారులు వెళ్లి తమ పరిధిలో ఉన్నటువంటి పంట కాలువను వెంటనే నూతనంగా ఏర్పాటు చేసి కట్టడాల తొలగించాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అధికారులు పోయి తమ పత్తిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీన పరుచుకొని టికెట్ పట్టా ఇచ్చి ఉంటే వాటిని రద్దుపరిచేందుకు అమలు చేయాలని ఆదేశించారు. పట్టాయి చేతి సాగు చేసుకుని జీవనం సాగించమని చెప్తున్నారు తప్ప ఇష్టం వచ్చినట్లుగా అక్రమ కట్టడాలను కట్టి ప్రభుత్వ భూమిని అమ్ముకుంటే ఎలాంటి పరిస్థితులే ఎదురవుతాయని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్రమ కట్టడాలపై నివేదిక ఇవ్వండి. తాసిల్దారు వెల్లడి. జాతీయ రహదారి పక్కన రోడ్డు ఆనుకొని అక్రమ నిర్మాణం జరుగుతున్న పనులను ఆపి వాటికి సంబంధించిన నివేదితను తనకు వెంటనే ఇవ్వాలని సంఘం తాసిల్దార్ సోమల నాయక్ ఆదేశించారు. పట్టణానికి చెందిన వీఆర్వో. మండల రెవెన్యూ సర్వేలు. వెంటనే అక్కడ నిర్మాణాలపై స్పందించి అవసరమైన నివేదిక ఇవ్వాలని వీఆర్వోను మండల సర్వేలను సంఘం తాసిల్దార్ సోమల నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా సోమ్లా నాయక్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ప్రభుత్వ ఉనికి సంబంధించి ఏదైనా నిర్మాణం కట్టాలంటే ఉన్నత అధికారుల వద్ద నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉందని తాసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూమి ఎవరికైనా అన్నితే వారికి రెవెన్యూ ఆక్ట్ ప్రకారము శిక్ష అరుపులు అవుతారని ఆయన తెలిపారు. ఇరిగేషన్ అధికారులు కూడా రెవెన్యూ అధికారులకు సహకారం అందిస్తే మత్స్య పరిష్కారం అవుతుందని సంఘం తాసిల్దార్ తెలిపారు. ఇక ప్రభుత్వ భూముల అమ్మకాలపై వెంటనే మెగాపరంగా ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారుల ద్వారా ఆక్రమణదారులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ వెల్లడించారు.

# సంఘంలో సచివాలయం మార్చొద్దు..

## ఎంపీడీఓ కి ఎంపీపీ వినతి పత్రం అందజేశారు..



**సంగం. నవంబర్ 17. శ్రీ చక్ర:** సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా సంఘంలో సచివాలయం 3 మార్చొద్దని మండల ఎంపీపీ కంతాపట్టిన పద్మమ్మ ఎండిఓ కు వినతిపత్రం సమర్పించారు. సంగం గ్రామ పరిధి లోని సంగం సచివాలయం 3 అనేది రాళ్ళచెలిక,ఓల్డ్ చెక్పోస్ట్ సెంటర్, తిరమణ తిప్ప ప్రజలు ఈ సచివాలయం కింద సేవలు పొందుతున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం ఈ సచివాలయం సంఘం శివాలయం దగ్గరికి మార్చాలని చూశారు .అక్కడికి మార్చడం వలన ప్రజలు దాదాపు 2 కిలోమీటర్ల వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న సచివాలయం 3 పరిధి లోని ప్రజలు సంగం మండల సీనియర్ నాయకులు కంటా బత్తిన రఘునాథ రెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది.ఆయన వెంటనే స్పందించి ఆరోజు ఎంపీడీఓ గారి దృష్టికి తీసుకొని వెళ్ళడం తో ఎంపిడిఓ గారు వెంటనే స్పందించి గతం లో ఉన్న ప్రదేశం లోనే సచివాలయం 3 నీకొనసాగిస్తున్నారు. మరలా పునరావతం కాకుండా ఈరోజు సంగం మండల ఎంపీపీ కంటా బత్తిన పద్మావతమ్మ గారు మరియు సంగం మండల వైసిపి సీనియర్ నాయకులు కంటా బత్తిన రఘునాథ రెడ్డి గారు ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేసి సచివాలయం 3 మారిస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని కావున ప్రజలకు అందుబాటు లోనే సచివాలయం ఉంచాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమం లో సంగం సచివాలయం 3 ప్రజలు,సంగం వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కల్పిస్తాం









## టిడ్కో గృహాల పూర్తికి రూ.18 కోట్లు విడుదల

## 10 వేల ఇళ్ల పనులు మార్చి 31 నాటికి పూర్తి చేస్తాం

## అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం

## పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు

## 187 టిడ్కో ఇళ్ల పంపిణీ మంత్రి టీజీ భరత్

**కర్నూలు, నవంబర్ 17 (శ్రీచక్ర):** ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఇస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. సోమవారం జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను మంత్రి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పంపిణీ చేశారు. ముందుగా నూతన గృహాలను ప్రారంభించి లబ్దిదారులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2,61,040 టిడ్కో గృహాలు ఉండగా, వాటిలో 1.40 లక్షల గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో కర్నూలులోనే 10 వేల ఇళ్లు ఉండటం, మిగిలిన వాటి పూర్తి కోసం రూ.18 కోట్లు మంజూరు కావడం మన ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత అని చెప్పారు. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లను ఇస్తున్నామని, మొత్తం 40 వేల మంది ఇక్కడ నివాసాలు ఏర్పడితే ఈ ప్రాంతం చిన్న పట్టణంలా మారుతోందనీ వివరించారు. నివాసాలు అధికంగా ఉండడమే సౌకర్యాల వేగవంతమైన అందుబాటుకు దోహదం అవుతుందని, పోలీస్ ఔట్‌పోస్ట్, యూ-టర్న్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట ఎంతోకొంత ప్రారంభిద్దామని అనుకొని రూ.1 కోటి అవసరం అవుతాయని భావించామని, మంత్రి నారాయణతో మాట్లాడగా ఏకంగా రూ.6 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి, అనంతరం అవసరాన్ని బట్టి రూ.18 కోట్లు ఏకంగా మంత్రి నారాయణ మంజూరు చేయించారని తెలిపారు. కాంట్రాక్టర్లు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. సమీపంలోనే పరిశ్రమలు రావడంతో స్థానికులకు ఉద్యోగావకాశాలు పెరుగనున్నాయని అన్నారు. కొందరు ప్రజల్లో తప్పుడు దావాలు పుట్టించడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోరాదని సూచించారు. . మన ప్రాంతం వెనకబడి ఉండటంతో పరిశ్రమలను తెచ్చేందుకు పరిపాలన శ్రద్ధగా పనిచేస్తోందని, బుధవారపేట షాపుల సమస్యను కూడా సామరస్యంగా పరిష్కరించామని తెలిపారు. ఔట్‌పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ ఏర్పాటు చేస్తూ, ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇక్కడే నివసించేందుకు వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. 2017లో చంద్రబాబు టిడ్కో గృహాలను ప్రారంభించారని, ఎన్నో ఏళ్ల తర్వాత పేదలకు ఇళ్లు అందుతున్న రోజు వచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 18 కోట్లు మంజూరు చేసి అన్ని వసతులను కల్పించడంతో మార్చి 31లోపు 976 ఇళ్లను అందించగలమని అన్నారు. మంత్రి టీజీ భరత్ అవ్వడం ప్రాంతానికి అదృష్టమని, ఓర్వకల్లు మండలంలో పరిశ్రమలు రావడంతో 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 20 లక్షల టార్గెట్ కాకుండా 50 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనే దిశగా మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. విదేశాల నుంచి కోట్ల పెట్టుబడులు తెస్తూ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తున్న టీజీ భరత్‌ను అభినందించారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ.. పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. టిడ్కోలో అన్ని వసతులతో పేదలకు అనువైన గృహాలు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న టిడ్కో గృహాలను ఈ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత ప్రభుత్వం వీటిని నాశనం చేసినప్పటికీ, మంత్రి టీజీ భరత్ అహర్నిశలు కృషి చేయడంతో మంత్రి నారాయణతో మాట్లాడి రూ.6 కోట్లు, తరువాత అవసరమైన మొత్తాన్ని కూడా మంజూరు చేయించారని చెప్పారు. జిల్లాకు పరిశ్రమలు భారీగా వస్తుండటం, నగరంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి విస్తరణలు వేగంగా సాగుతుండటం ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతమని తెలిపారు. పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లు అందజేస్తున్నామని, మిగిలిన గృహాలను పూర్తయ్యే వెంటనే ప్రతి వారం హ్యాండోవర్ చేస్తామని తెలిపారు. నిర్మాణాలు అత్యుత్తమ నాణ్యతతో, కొత్త టెక్నాలజీతో, ఎటువంటి అవాంతరాలు లేకుండా జరుగుతున్నాయని చెప్పారు. ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్ర స్థాయి అధికారులతో సమన్వయం చేయడంతో పనులు వేగంగా పూర్తవుతున్నాయని వివరించారు. రవాణా, తాగునీటి సరఫరా, రహదారులు, రేషన్, పెన్షన్, విద్యుత్, డ్రైనేజీ వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ, లబ్దిదారులు ఇళ్లలో నివసించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వమ్మ, బొందిలి కార్పొరేషన్ విక్రమ్‌సింగ్, బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కే శ్రీనివాసరావు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజూనాథ్, ఏపి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బోయ రామాంజనేయులు, కార్పొరేటర్లు పరమేష్, క్రైప పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ప్రస్తుతం విద్యుత్ మిగులు దేశం

## కేంద్ర విద్యుత్ మంత్రి మనోహర్ లాల్







**కర్నూలు, నవంబర్ 17 (శ్రీచక్ర):** పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని శ్రీ మనోహర్ లాల్ అన్నారుబీ పిఎస్పిల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను నొక్కి చెప్పారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ పిఎస్పిల గురించి చర్చిస్తుంది. 224 జీ పిఎస్పీ సామర్థ్యాన్ని గుర్తించారు మరియు వివిధ దశలలో ప్రాజెక్టులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పిన్నాపురంలో పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని విద్యుత్ మంత్రిత్వ శాఖ సోమవారం ఏర్పాటు చేసింది. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (పీఎస్పీలు)పై దృష్టి సారించిన ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ అధ్యక్షత వహించారు. దీనికి విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్, లోక్‌సభ మరియు రాజ్యసభ నుండి విద్యుత్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులు, విద్యుత్ మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యుత్ అథారిటీ (సిఇఎ ) మరియు సీపీఎస్యు ల నుండి సీనియర్ అధికారులు హాజరయ్యారు. సభ్యులను ఉద్దేశించి కేంద్ర విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం విద్యుత్ మిగులు దేశం అని, అయితే, పరిమిత సామర్థ్య సంబంధాల కారణంగా అదనపు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం తక్కువగా ఉపయోగించబడుతుందని అన్నారు. ఈ మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడం ద్వారా మరియు సౌరశక్తి లేని సమయాల్లో విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం ద్వారా పిఎస్పిలు కీలక పాత్ర పోషించగలవని ఆయన నొక్కి చెప్పారు. %ూూా% జలాశయాల నుండి బాష్పీభవన నష్టాల సమస్యపై, ఆచరణీయ పరిష్కారంగా తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను అమలు చేయాలని మంత్రి సూచించారు. సకాలంలో స్థల కేటాయింపు, నీటి కేటాయింపు మరియు వేగవంతమైన అనుమతుల ద్వారా %ూూా% అభివృద్ధిని సులభతరం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాల కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. %ూూా%ల అభివృద్ధిని వేగవంతం చేయడానికి గ్రీన్ ఎనర్జీ సెస్, నీటి పన్ను మరియు రిజర్వాయర్ లీజు ఫీజులు వంటి ఛార్జీలను ఉపసంహరించుకోవడం గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని ఆయన కమిటీ సభ్యులను కోరారు. దేశవ్యాప్తంగా దాదాపు 224 జీవీ పీఎస్పీ సామర్థ్యాన్ని గుర్తించినట్లు కమిటీ సభ్యులకు సమాచారం అందింది. వీటిలో, దాదాపు 7 జీవీ మొత్తం సామర్థ్యం కలిగిన పది పీఎస్పీలు ప్రారంభించబడ్డాయి, దాదాపు 12 %+ఔ% సామర్థ్యం కలిగిన మరో పది %ూూా%లు నిర్మాణంలో ఉన్నాయి మరియు దాదాపు 78 %+ఔ% సామర్థ్యం కలిగిన యాభై ఆరు %ూూా%లు ప్రణాళిక మరియు అభివృద్ధి యొక్క వివిధ దశలలో ఉన్నాయి. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (పిఎస్పీ) అభివృద్ధిని వేగవంతం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన కీలక విధాన కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. వీటిలో సైట్ కేటాయింపు కోసం విధానాలను వివరించే %ూూా% అభివృద్ధికి మార్గదర్శకాల జారీ, ఉచిత విద్యుత్ మరియు స్థానిక ప్రాంత అభివృద్ధి నిధి బాధ్యతల నుండి మినహాయింపు మరియు 30.06.2028న లేదా అంతకు ముందు మంజూరు చేయబడిన ప్రాజెక్టులకు 25 సంవత్సరాల పాటు అంతర్-రాష్ట్ర ప్రసార (ఐఎస్టీఎస్) ఛార్జీలను పూర్తిగా మాఫీ చేయడం ఉన్నాయి. మౌలిక సదుపాయాలను ప్రారంభించడానికి ప్రభుత్వం బడ్జెట్ మద్దతును విస్తరించింది, ఇంధన నిల్వ వ్యవస్థల కోసం పునరుత్పాదక వినియోగ బాధ్యతలను నోటిఫై చేసింది మరియు %ూూా%ల నుండి నిల్వ సామర్థ్యం/నిల్వ చేయబడిన శక్తిని సేకరించడానికి టారిఫ్-ఆధారిత పోటీ బిడ్డింగ్ (టీబీసీబీ) మార్గదర్శకాలను జారీ చేసింది. ఇంకా, ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్-లూప్ పీఎస్పీలను సిఇఎ సమ్మతి అవసరం నుండి మినహాయించారు. అదనంగా, హైడ్రో మరియు %ూూా% ప్రాజెక్టులకు %జజూా% సమ్మతి కోసం మూలధన వ్యయ పరిమితిని ?3,000 కోట్లకు సవరించారు, పోటీగా బిడ్ చేయబడిన ప్రాజెక్టులకు మునుపటి పరిమితి ?2,500 కోట్లు మరియు మౌ-మార్గ ప్రాజెక్టులకు ?1,000 కోట్లు. విద్యుత్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులు %ూూా% లకు సమగ్ర విధాన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖను ప్రశంసించారు. ఆఫ్ స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పీఎస్పీ లకు సాంకేతిక మదింపు అవసరాలను సడలించడం, మౌలిక సదుపాయాలను ప్రారంభించడానికి బడ్జెట్ మద్దతు ద్వారా సాధ్యతను బలోపేతం చేయడం మరియు ఐఎస్టీఎస్ ఛార్జీల మాఫీ వంటి ఇటీవలి చర్యలు డెవలపర్లు మరియు రాష్ట్రాలలో విశ్వాసాన్ని గణనీయంగా మెరుగుపరిచాయని వారు గుర్తించారు. దేశవ్యాప్తంగా %ూూా%ల అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కమిటీ సభ్యులు విలువైన సూచనలను అందించారు. %ూూా%ల పర్యావరణ ప్రభావాలు మరియు పవన మరియు సౌర వంటి పునరుత్పాదక ఇంధన వనరులను కూడా కమిటీ చర్చించింది. వారు %ూూా%ల ప్రయోజనాలను నొక్కిచెప్పారు, వాటి సాపేక్షంగా తక్కువ పర్యావరణ ప్రభావాన్ని హైలైట్ చేశారు. విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్ కూడా కమిటీని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 2025-26లో 1680 మెగావాట్ల పిన్నాపురం పిఎస్పిలోని ఎనిమిది యూనిట్లను 500 మెగావాట్ల టెహ్రీ పిఎస్పితో పాటు విజయవంతంగా ప్రారంభించడం కేంద్రం, రాష్ట్రాలు, సిపిఎస్‌యులు మరియు ప్రైవేట్ రంగం మధ్య బలమైన సమన్వయాన్ని ప్రతిబింబించే ప్రధాన జాతీయ విజయమని తెలియజేశారు.

# ఏపీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలి,

## రాష్ట్ర కార్యదర్శి కేఎండి. ఫరూక్ ,జిల్లా ఉపాధ్యక్షులు నర్సప్పలు డిమాండ్,

## ఏపీజేఎఫ్ మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులుగా జి. మోహన్ రెడ్డి ఎన్నిక,





**ఎమ్మిగనూరు,నవంబర్, 17 (శ్రీ చక్ర):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎండి.ఫరూక్, జిల్లా ఉపాధ్యక్షులు నరసప్ప డిమాండ్ చేశారు. ఈమెరకు ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెయండి.ఫరూక్, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో 50% రాయితీతో కూడిన ఉచిత విద్యను అందించాలని, మండల స్థాయి రిపోర్టర్లకు రెండున్నర సెంట్లు ,పట్టణంలో పనిచేస్తున్న రిపోర్టర్లకు మూడున్నర సెంట్ల స్థలాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. విలేకరుల హక్కుల కోసమే అలుపెరగకుండా పోరాటం చేస్తామని మండల స్థాయి రిపోర్టర్లకు హామీ ఇచ్చారు.ఏపీజేఎఫ్ ఆదోని డివిజన్ కమిటీల బలోపేతం కొరకు ఆదోని కన్వీనర్ గా రాజశేఖర్ ను, ఉపాధ్యక్షులుగా ప్రసన్నకుమార్ ను, ఎన్నుకోవడం జరిగింది. వారితోపాటు మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులుగా జి.మోహన్ రెడ్డి,గోనెగండ్ల మండల అధ్యక్షులుగా హనుమన్న, ఉపాధ్యక్షులుగా మునెప్ప, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులుగా భీమన్న, ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులుగా అజిత్, పెద్ద కడుబూరు మండల అధ్యక్షులుగా జి.భీమారెడ్డి, మండల కార్యదర్శిగా కే.నర్సప్ప ఆచారి, వీరందరినీ నూతనంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షులు,కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శి కే.యం.డి. ఫారుక్, జిల్లా ఉపాధ్యక్షులు నరసప్ప కి అలాగే ఎమ్మిగనూరు కార్యదర్శి దాసు కు శాలువుతో సత్కరించి, పూలమాలతో ఘనంగా సన్మ? సన్మానం చేశారు. ప్రతి ఒక్క జర్నలిస్టులు సమాజం పట్ల బాధ్యతరాయితంగా వ్యవహరించాలని కోరారు. జర్నలిస్టులు వారి హక్కుల కోసం పోరాడీ, ఏపీజేఎఫ్ యూనియన్ కొరకు బలోపేతం చేయాలని ఆయా మండలాల అధ్యక్షులు,కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండలాల స్థాయి జర్నలిస్టులు నూర్ బాషా, చెన్నయ్య,దళిత ప్రజా సంఘాల నాయకులు సుమాల చార్లెస్,తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, నవంబర్ 17. (శ్రీచక్ర):** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని తెలిసిన వ్యక్తులతో కలిసి ఆన్ లైన్ లో జె ఎమ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో ఒక కోటి 42 లక్షల 24 వేలు ఇన్వెస్ట్ మెంట్ చేశాము. ఒక లక్షకు నెలకు 1 లక్ష 35 వేలు ఇస్తామని 3 నెలలు లాభాలు చూపించి ఆన్ లైన్ లో నమ్మించారు. తర్వాత ఆన్ లైన్ లో కంటాక్ట్ లో లేకుండా పోయారని, కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన యశ్వంత్ ఫిర్యాదు చేశారు. 2) భాను ప్రసాద్ వైజాగ్ లోని ఎల్ టి డబ్ల్యూ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 10 మంది నుండి ఒక్కొక్కరి నుండి రూ. 1 లక్ష 50 వేలు తీసుకోని మోసం చేశాడని ఆదోనికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. 3) హుస్సేన్ , సుబ్బయ్య లు నన్ను కంట్రాక్ట్ బేసిక్ క్రింద తక్కువ జీతం ఉద్యోగం ఎన్ని రోజులు చేస్తావు అని, ఉద్యోగం పర్మినెంట్ చేపిస్తామని చెప్పి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన జగన్నాథం ఫిర్యాదు చేశారు. 4) 6 మంది కోడుకులు చూసుకోవడం లేదని , తల్లిదండ్రులని చూడకుండా అన్నం పెట్టకుండా కొట్టి , ఇబ్బందులకు గురి చేస్తున్నారని సి. బెలగల్ మండలం, కోండాపురం కు చెందిన తిమ్మప్ప ఫిర్యాదు చేశారు. 5) బోయ రామక్రిష్ణ అనే వ్యక్తి రూ. 6 లక్షల 80 వేలకు ప్లాటు అమ్మి , అగ్రిమెంట్ చేయించి కనబడకుండా పోయాడని ఎమ్మిగనూరు చెందిన షేక్ యూస్ ఫ్ ఫిర్యాదు చేశారు. 6 పొలం రస్తా విషయం పై దాడి చేశారని ఆదోని మండలం , దిబ్బనకల్లు గ్రామంకు చెందిన బుజ్జనల ఈరమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు రామకృష్ణ , ఇబ్రహీంలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలికకు రూ లక్ష విరాళం.

## వికాస్ ,జయ మణికాంత్ నేతృత్వంలో సేకరించిన విరాళం

## మంత్రి సుభాష్ చేతులమీదుగా బాధితు కుటుంబానికి అందుచేత.







**రామచంద్రపురం, నవంబర్ 17( శ్రీచక్ర):** వికాష్, జయ మణికాంత్ సహకారంతో, తుని హైవేపై గాయపడిన ఇషికా దయానాకు వీరు సేకరించిన విరాళం రాసన్ త్రీ శుభసేతుల మీదుగా బాధ కుటుంబానికి అందజేశారు.తుని, హైవేపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 ఏళ్ల బాలిక ఇషికా దయానా తీవ్రంగా గాయపడింది. దీంతో ఈ ఘటనపై భారత ఆహార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సభ్యులు మద్దా వికాష్ , మంత్రి పిఎ పి. జయ మణికాంత్, తమ వాట్సాప్ స్టేటస్ ద్వారా ప్రజల సహకారంతో సుమారు 1,00,000 రూపాయలు విరాళాన్ని సేకరించారు. సేకరించిన విరాళాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ ప్రమాదం జరిగిన రోజే, మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వెంటనే స్పందించి కాకినాడ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి, ఇషికా అత్యవసర శస్త్రచికిత్స కోసం అవసరమైన సహాయం అందించారు. దురదృష్టవశాత్తు, ఇషికా ఒక కన్ను చూపును కోల్పోయింది. ఆమెకు త్వరలో కృత్రిమ నేత్రగోళం అమర్చడం, అలాగే ముక్కు , చెవి సంబంధిత మరిన్ని శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. భవిష్యత్ వైద్య అవసరాలపై అవసరానికి అనుగుణంగా సహాయం అందించేందుకు సత్యం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వికాష్, నిధుల సేకరణలో ముఖ్య పాత్ర పోషించిన మంత్రి పిఎ జయ మణికాంత్ కి ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాన దాతలైన అరిగెల పండు, దాసరి సతీష్, కె. సుధా రమణి, నరేష్ బంద్రెడ్డి, డా. సన్యాసి పాత్రుడు, వణం ఉపేంద్రనాథ్ ,ఇతరులు సైతం సహృదయంతో ఆర్థికంగా సహకరించినందుకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో వికాష్ మాట్లాడుతూ , అత్యవసర పరిస్థితుల్లో సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే ప్రాణాలను రక్షించగలమని. ఇషికా చికిత్స కొనసాగుతున్న నేపధ్యంలో, అవసరమైన సందర్భాల్లో కుటుంబానికి తమవంతు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.బాలిక కుటుంబ కృతజ్ఞతలను వ్యక్తం చేసి ఈ విరాళం సేకరణలో ముందుండి సహకరించిన మద్దా వికాస్, జయ మణికాంత్, ప్రమాద సమయంలో వెంటనే స్పందించి అత్యవసర చికిత్స ఖర్చులను భరిస్తున్న వాసంశెట్టి సత్యంకి, సహృదయంతో సహకరించిన ఇతర దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సహకారానికి ప్రోత్సాహం ఇచ్చిన మంత్రి సుభాష్ కి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని మంత్రి సుభాష్ అభినందించారు. తుని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ముందడుగు వేసిన వికాష్ , జయ మణికాంత్ యొక్క సమాజపట్ల బాధ్యతా భావాన్ని ఆయన ప్రశంసించారు. యువ నాయకులు ఈ తరహా సేవా కార్యక్రమాల్లో ముందుండటం ఎంతో ఆనందదాయకమని, ఇటువంటి సేవాభావం మరింత మంది ప్రజల్లో స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వికాష్ ,జయ మణికాంత్ ప్రజలకు అండగా నిలుస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ మేరిగ మురళి ని కలిసిన శ్రీ కాళహస్తి యువత



**కోట నవంబర్ 17 (శ్రీ చక్ర):** శ్రీ కాళహస్తి దేవస్థానం ను దర్శించుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ. మురళీధర్,అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ గూడూరు నియోజకవర్గ యువ నాయకులు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి అధ్వర్యంలో బుల్లెట్ జయషమ్ యుత్(ఎక్స్ బోర్డు మెంబెర్) శ్రీకాళహస్తి యువత ఘనంగా సత్కరించారు.తనను అభిమానంతో సత్కరించిన యువత కు ఎమ్మెల్సీ మేరిగ. మురళి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు శ్రీ ప్రగతి విద్యార్థులు ఎంపిక



**కోట నవంబర్ 17 (శ్రీ చక్ర)** ఐ డీల్ ప్లే అబాకస్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన తమిళనాడు రాష్ట్ర స్థాయి ఆన్లైన్ కాంపిటేషన్ లో శ్రీ ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీ ప్రగతి విద్యా సంస్థల కరెస్పాండంట్ పసుపులేటి.కిషోర్ మాట్లాడుతూ ఫస్ట్ క్లాస్ చదువుచున్న సీ హెచ్. హన్నాహ రాజ్ పాల్ జెడ్ టు బి కేటగిరి లో మొదటి బహుమతి గెలుచుకున్నదని,అదేవిధంగా ఫిఫ్త్ క్లాస్ చదువుచున్న సీ హెచ్ శ్యాంవేల్ రాజ్ పాల్ ఏ వన్ కేటగిరి లో ఫిఫ్త్ ప్రైజ్ సాధించాడని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులు జనవరి 7 వ తేది జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు.అనంతరం శ్రీ ప్రగతి విద్యాసంస్థల అధినేత పసుపులేటి.కిషోర్ ఆయా విద్యార్థులను అభినందించారు.

# డాక్టర్ షేక్ మహబూబ్ ఉలికి వరించిన అరుదైన అవార్డు విధానం

## డాక్టర్ మహబూబ్ ఒలిని అభినందించిన పలువురు వక్తలు



**మార్కాపురం నవంబర్ 17 శ్రీ చక్ర:** మార్కాపురం కరప్షన్ ఫ్రీ ఇండియా సి ఎఫ్ ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన. కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి.డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఇదివరకే వివిధ రెండు సంస్థల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు వ్యవహరిస్తున్నారు - 1. యోగ్దానం సహారా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా 2. సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ఆంధ్రప్రదేశ్రాష్ట్రఅధ్యక్షులుగా. ఈరోజు కరప్షన్ ఫ్రీ ఇండియా సంస్థ జాతీయ అధ్యక్షులు జనబ్ ఆఫ్తాబ్ అన్సారి అపోలో మరియు కరప్షన్ ఫ్రీ ఇండియా సంస్థ భారతదేశ ప్రధాన కార్యదర్శి జనబ్ సయ్యద్ ముదస్సిర్ పీర్ ఖాద్రి గారు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటన జారీ చేశారు. కరప్షన్ ఫ్రీ ఇండియా సంస్థ జాతీయ అధ్యక్షులు జనబ్ ఆఫ్తాబ్ అన్సారి అపోలో మాట్లాడుతూ మీయొక్క నేతృత్వంలో కరప్షన్ ఫ్రీ ఇండియా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాగా అభివృద్ధి చెందుతుంది మరియు మీరు బ్రష్టాచారంపై ఆంధ్రప్రదేశ్ ప్రజల గొంతుగా ఉండి వారికి న్యాయం చేస్తారని నేను ఆశిస్తున్నాను.డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు ఇచ్చిన అవినీతి రహిత భారత దేశ సమస్త రాష్ట్ర అధ్యక్షులు జనబ్ ఆఫ్తాబ్ అన్సారి అపోలో గారికి మరియు సయ్యద్ ముదస్సిర్ పీర్ ఖాద్రి గారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నామీద నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను రాష్ట్రంలో జరిగే అవినీతి పై ప్రజల గొంతుగా ఉంటానని తెలుపు తునన్ను.

# వెలుగోడులో మంగళవారం నుండి తితిదే ధార్మిక కార్యక్రమాలు

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే





**వెలుగోడు, నవంబర్ 17 (శ్రీచక్ర):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణం, రాజావీధిలో వెలసిన శ్రీరామాలయం నందు ( అమ్మవారిశాల ప్రక్కన) ప్రముఖ పురాణపండితులు శ్రీనివాస రామానుజదాసుచే మంగళవారం సాయంత్రం 6 గం. నుండి శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సత్సంగం సభ్యులతో కలిసి కార్యక్రమం జరుగు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన వైదిక ధర్మాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేయాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానములు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వెలుగోడులోని వివిధ ధార్మిక సంస్థలు, భజన బృందాలు, సాంస్కృతిక బృందాలు అందరు కూడా ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు లాలం శ్రీనివాసులు, వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం కార్యదర్శి తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అధ్యక్షులు లాలం సుధాకర్, సత్సంగం సభ్యులు టి. కళ్యాణి, శారదమ్మ, లక్ష్మీదేవి, మల్లీశ్వరి, కలావతి, లక్ష్మిసుభాషిణి, శారదా, సుచిత్ర, పుష్పావతి, సత్యావతి, లత, కాంతమ్మ, దేవలక్షుమ్మ, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు 3 నెలల జైలు శిక్ష, జరిమానా

## న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి



**కర్నూలు లీగల్, నవంబర్ 17 (శ్రీ చక్ర):** చట్ట ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ పట్టించుకోకుండా వీధుల్లో వదిలేసిన వారిపై క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారము 3 నెలల జైలు శిక్ష మరియు రూ.5వేల రూపాయల జరిమానా విధించబడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. సోమవారం నగరంలోని మద్దూర్ నగర్ లోని అమ్మ వృద్ధుల ఆశ్రమంలో తల్లిదండ్రులు, వయో వృద్ధా పౌరుల భరణ పోషణ మరియు సంక్షేమ చట్టం - 2007 పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలపై మెయింటెనెన్స్ కేసులు వేసి వారి నుండి తమ జీవనానికై భరణాన్ని పొందవచ్చునని తెలిపారు. వృద్ధులకు %శ్రీ% న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను లేదా టోల్ ఫ్రీ నెంబర్.15100కు ఫోన్ చేసి తమ సమస్యను తెలుపు కోవచ్చని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు వృద్ధులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది రాంపుల్లయ్య, ఆశ్రమం నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో సినీ నటుడు గౌతమ్ రాజు దంపతులు.

## ఘనంగా ఆనంద అమృతవల్లి సమేత శ్రీ కళ్యాణ సోమేశ్వర స్వామి కల్యాణం.





**రామచంద్రపురం, నవంబర్ 17( శ్రీచక్ర):** ద్రాక్షారామ బెస్తవీధి లో వెలసిన ఆనంద అమృతవల్లి సమేత సోమేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు . కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఆదివారపు పేటకు చెందిన కీర్తి శేషులు. గంపల సోమేశ్వరరావు వారి ధర్మ పత్ని భార్గవి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సినీ నటుడు గౌతంరాజు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాట్ల నాగేశ్వరరావు, గంపల వెంకట సోమరాజు,వాసంశెట్టి భవానీ శంకర్, కనకమేడల సాంస్కరనంద స్వామీజీ, మాజీ సర్పంచ్ యాట్ల చిన్న అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలో తొలి అడుగుతో ఆకట్టుకున్న చిన్నారి షేక్ సాయిదా






**కర్నూలు, నవంబర్ 17 (శ్రీచక్ర):** కాకినాడలో 15 మరియు 16 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో స్థానికంగా నివసిస్తున్న చిన్నారి షేక్ సాయిదా ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించింది. వైట్ కలర్ హెల్మెట్ ధరించి క్రీడా మైదానం లోకి ప్రవేశించిన సాయిదా, వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో ధైర్యంగా పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ప్రతి రౌండ్‌లో ప్రత్యర్థులతో ధైర్యంగా పోటీ పడి, తాను నేర్చుకున్న కరాటే సాంకేతికత లను సమర్థంగా ఉపయోగించు కున్న సాయిదా ప్రదర్శనకు నిర్వాహకులు మరియు ప్రేక్షకులు విశేషంగా అభినందనలు తెలిపారు.చిన్న వయస్సులోనే ఇంత ధైర్యం, క్రమశిక్షణ చూపడం నిజంగా ప్రేరణగా నిలుస్తుందని క్రీడా గురువులు అభిప్రాయపడ్డారు. పోటీల అనంతరం సాయిదాకు జడ్జీలు ప్రశంసలు తెలియ జేయగా, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు,గురువులు ఆమె విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ షబానా.



బిజెపి స్టేట్ మహిళ నాయకురాల

**మార్కాపురం,నవంబర్ 17: శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహం నందు బిజెపి మైనార్టీ మోర్చామాజీరాష్ట్రఉపాధ్యక్షురాలు షేక్ షబానా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికిజన్మదినశుభాకాంక్షలు తెలిపారు..శాలువా తో సత్కరించి మొక్కను అందించారు.నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు ప్రజా శ్రేయసే లక్ష్యంగా ముందుకెళ్తున్న కందుల నారాయణరెడ్డి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని షేక్. షబానా ఆకాంక్షించారు.

# తుమ్మల చెరువు హైస్కూల్ కు బస్సు ఏర్పాటు చెయ్యాలి. ఎంపీజే



**మార్కాపురం నవంబర్ 17 శ్రీ చక్ర:** మార్కాపురం.. ప్రకాశం జిల్లా తర్లుపాడు ద్వారా పరిసర గ్రామాలు విద్యార్థిని, విద్యార్థులు తుమ్మచెరువు జడ్పీ హైస్కూల్ కు రావాలంటే మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా సీత నాగులవరం, సూరేపల్లి, కేతగుడిపి, బుడ్డ పల్లి, జగన్నాధపురం వంటి గ్రామస్తుల విద్యార్థులకు తుమ్మల చెరువు మీదుగా ఆర్టీసీ బస్సును తిప్పవలసిందిగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజే) తరపున ఆర్టీసీ సూపరింటెండెంట్ కు వినతి పత్రం ఇచ్చి దాదాపు నెల కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ రోజు మీకోసం కార్యక్రమంలో ఇంఛార్జి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన యంపీజే సభ్యులు. ఈ సందర్భంగా మార్కాపురం %వీజీ% పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్మీరావలిమాట్లాడుతూ..ఈ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో తుమ్మల చెరువు హైస్కూల్ వెళ్లలేక మానుకొనవలసిన పరిస్థితి ఉందని, ఈ దారిలో విష కీటకాలు కూడ ఉన్నందున మార్కాపురం నుంచి తాడివారి పల్లికు వెళ్లే బస్సును ఈ గ్రామాల మీదుగా తిప్పాలని, ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్సును ఏర్పాటు చేయాలనికోరారు.ఈకార్యక్రమంలో యంపీజే మాజీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు పి మహబూబ్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మెరిట్ స్టూడెంట్ విద్యార్థినిలకు స్కాలర్షిప్ పంపిణీ

మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో రెడ్డి మహిళా కాలేజీ నందు బెంచీలు ఏర్పాటు

మానవతా సేవా సంస్థ అధ్యక్షులు గుంతక సుబ్బారెడ్డి వెల్లడి





**మార్కాపురం నవంబర్ 17 శ్రీ చక్ర:** మార్కాపురం బాలల దినోత్సవం సందర్భంగా మార్కాపురం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెడ్డి ఉమెన్స్ కాలేజ్ నందు పదిమంది మెరిట్ విద్యార్థినికులకు స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది మరియు రెడ్డి ఉమెన్స్ కాలేజీలో 4 బెంచీలు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ 86 87 బ్యాచ్ గ్రూప్ తరఫున రెండు బెంచీలు కంభం సెంటర్ లో నాలుగు బెంచీలు కమల హ్యాపీ హోమ్స్ లో ఒక బెంచి టోటల్గా మార్కాపురం పరిస ప్రాంతం మొత్తం కలిపి 11 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. దాతల సహకారంతోటి ఈ కార్యక్రమం ఉద్దేశించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అన్నా రాము మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున మొత్తం తొమ్మిది కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు పేద విద్యార్థులకు పది మందికి స్కాలర్షిప్ ను మరియు మార్కాపురం పరిసర ప్రాంతాల్లో దాతల సహకారంతోటి 11 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సహకరించిన దాతలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు, పేరం సత్యనారాయణ గారు, తన్నీరు వెంకటరమణ ,పివి కృష్ణారావు ,కంచర్ల చెన్న కృష్ణ, బచ్చుసుబ్రహ్మణ్యం, కలవ భాస్కర్, డి.వి.ఆర్, జలీల్ భాష, భక్తాంజనేయులు, కమిటీ సభ్యులు డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్





**మార్కాపురం నవంబర్ 17 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణం నందు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ గారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున గారు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, కంబం వెంకట రమణ, శివ సింగ్, ఫణీంద్ర, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మేధావులు ఎటువైపు?



ఉమ్మడి ఏపీలో తెలంగాణ గోస అందరినీ కదిలించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే గానీ ఈ బాధలు తీరవని అన్ని వర్గాలు భావించాయి. అందుకే, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మేధావి, ఉద్యోగ, ప్రజా సమూహాలు తెలంగాణ సాధన కోసం ఒక్కటయ్యాయి. అయితే ఇదంతా కేసీఆర్ ముందుపడిన తర్వాతే. ఈ సకలజనుల ఐక్యతను పిడికిలిలా ధరించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది కూడా ఆయనే. ఎన్నేండ్లు, ఎన్ని ఆందోళనలను చేపట్టినా రాజకీయంగా ఎదుర్కొంటే తప్ప రాష్ట్రం సిద్ధించదన్న సంకల్పంతో కేసీఆర్ నాడు తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. సుదీర్ఘ కాల ఉద్యమానికి తన రాజకీయ చతురతను జోడించి స్వరాష్ట్రం కల సాకారమయ్యేందుకు ఆయన కృషిచేశారు. ఉద్యమకాలంలో రాజకీయ శక్తులు ఎన్నికల సమరం ద్వారా చట్టసభల్లో ప్రజల కాంక్షను వినిపించగా, మిగతా వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీలుగా ఏర్పడి పాలకులపై ఒత్తిడిని పెంచాయి. మొత్తం కళలన్నీ తెలంగాణ గానం చేశాయి. తెలంగాణ ధూం ధాం, రచయితల వేదికలు ప్రజలను ఒక్క తాటిపైకి రప్పించాయి. తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెగించి 'జై తెలంగాణ' అన్నారు. యువత, విద్యార్థులు ఆత్మత్యాగాలకు సిద్ధపడ్డారు. మేధావి వర్గం తమ తమ భావజాల రేఖలు దాటి తెలంగాణ చరిత్రను, అస్తిత్వాన్ని తెలుపుతూ రాష్ట్ర ఆవశ్యకతను గట్టిగా వినిపించింది. మేధావులు పత్రికల్లో వరుసగా వ్యాసాలు రాస్తూ, టీవీ ఛానళ్ల చర్చల్లో పాల్గొంటూ, వేదికలపై ప్రసంగాలు చేస్తూ వాస్తవిక పరిస్థితులను ప్రపంచం ముందుంచారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కూడా సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్ లాంటి నిరసన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. అప్పటి వరకు వీరందరి ఆకాంక్ష ఒక్కటే.. 'తెలంగాణ రావాలె, ప్రజల బతుకులు మారాలె' అని తప్ప సొంత లాభం, పదవుల కాంక్ష వారికి లేదు. విద్యార్థి, ఉద్యోగ దశల్లో కమ్యూనిస్టు భావజాలానికి కట్టుబడి అప్పటికే పలు సామాజిక సమస్యలపై పోరాడుతున్నవారు ఈ మేధావి వర్గంలో ఎక్కువగా ఉన్నారు. అంతవరకు వారిది ప్రజాపక్ష, ప్రతిపక్ష పాత్రనే. ప్రభుత్వాలను నిలదీయడమే తప్ప పాలనలో పాలుపంచుకోలేదు. పాలకులవైపు ఉండటమంటే ప్రజలకు దూరమవడమే అనే భావన కూడా ఉండేది. ప్రగతిశీల ఉద్యమ నేపథ్యంతో ప్రభుత్వ సత్కారాలను సైతం ఎందరో తిరస్కరించేవారు. తెలంగాణ వచ్చాక ఈ మేధావి వర్గంలో చాలామందికి ప్రభుత్వ పదవుల్లో, పాలక మండళ్లలో అవకాశాలు లభించాయి. దొరికినవారు ప్రభుత్వ విధుల్లో సంతోషంగా తమ పాత్రలను పోషించారు. హోదాల వల్ల వారికెంతో సంతృప్తి కూడా దక్కింది. ఊహించని పదవులను కట్టబెట్టిన కేసీఆర్‌కు దండాలు పెట్టారు. పదేండ్ల కేసీఆర్ పాలనను సమర్థిస్తూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను కీర్తిస్తూ మాట్లాడారు. పత్రికల్లో వ్యాసాలు రాశారు. కొందరు పుస్తకాలు రాశారు. ప్రభుత్వంపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. ఈ క్రమంలో తమ పూర్వాశ్రమపు కమ్యూనిస్టు భావజాలాన్ని తుడిచేసుకున్నారు. ప్రభుత్వ వాహనం, లక్షల్లో వేతనం, నలుగురిలో గొప్పతనం కొత్త మైకాన్ని ఇచ్చాయి. అధికారం ఇచ్చిన కొత్త రుచులు ఇష్టంగా మారాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక గత పాలకుల వద్ద గౌరవం, హోదాలు దక్కనివారిని కాంగ్రెస్ పార్టీ చేరదీయడం మొదలుపెట్టింది. అది ఓ రాజకీయ ఎత్తుగడ. అందులో భాగంగానే అందెశ్రీని కాంగ్రెస్ అక్కున చేర్చుకుంది. కోదండరాం ఎమ్మెల్సీ అయ్యారు. ఇందులో ఎవరినీ తప్పుబట్టాల్సిన అవసరం లేదు. పెట్టే అమ్మను వదులుకొమ్మని ఎవరూ చెప్పరు. అయితే, కేసీఆర్ పాలనను విమర్శించినవారిలో రెండు రకాల వారున్నారు. కొందరేమో పదవులకు ఆశపడి, ఇవ్వని కారణంగా విమర్శించినవారు, మరికొందరేమో తమ సహజ ప్రవృత్తితో విమర్శించినవారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మొదటి రకాన్ని సంతృప్తిపరచి కేసీఆర్‌పై వారు విరుచుకుపడేలా వారిని తయారు చేసుకుంటున్నారు. వీరిలో రచయితలు, జర్నలిస్టులు, కళాకారులు ఉన్నారు. తెలంగాణ వచ్చిందనే తృప్తి కన్నా కేసీఆర్ తమకు ఏ పదవి ఇవ్వలేదన్న కసి వారి విమర్శల్లో కనబడుతుంది. అదంతా వారి వ్యక్తిగతం. కేసీఆర్ హయాంలో ఎందరో రచయితలు, మేధావులు పదవులు పొందారు. వారి పదవీకాలం కూడా పూర్తయింది. కొందరికి తిరిగి పదవులు దక్కాయి, కొందరికి దక్కలేదు. దక్కనివారిలో కొందరు వెంటనే విమర్శాపర్వం ఎత్తుకున్నారు. కొందరేమో మరో అవకాశం కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో అకాడమీ, కార్పొరేషన్లకు పెద్దలుగా ఉన్నవారు రాజీనామా చేయక తప్పలేదు. బీఆర్ఎస్ తిరిగి గెలిస్తే వీరి పదవులకు ఢోకా ఉండేది కాదు. కేసీఆర్ వీళ్లను కావాలని దూరం చేసుకోలేదు. ఈ లెక్కన పదవులు దక్కినవారైనా అన్నివేళలా కేసీఆర్‌కు అనుయాయులుగా ఉండాలి. తెలంగాణ వచ్చాక పదవులు వద్దనుకొన్నవారిని ఏమనలేం. పదవులు దక్కనివారిని కూడా తప్పుబట్టలేం. కానీ, తెలంగాణ రాకతో కేసీఆర్ హయాంలో పదవులు, గౌరవాలు పొందినవారు కాంగ్రెస్ పంచన చేరడమే ఆక్షేపణీయం. నిజానికి, బీఆర్ఎస్ హయాంలో పదవుల్లో ఉన్నవారు కేసీఆర్, రేవంత్ పాలనల మధ్య వ్యత్యాసాలపై, మంచి చెడులపై బహిరంగంగా మాట్లాడాలి. కానీ, చాలామంది వ్యూహాత్మకంగా మౌనంగా ఉంటున్నారు. హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైనా నోరెత్త డం లేదు. రేవంత్‌రెడ్డి చేపడుతున్న తెలంగాణ చిహ్నాల మార్పుపై మాట్లాడటం లేదు. తెలంగాణ తల్లిని అప్పుడు మెచ్చుకున్న నోళ్లే ఇప్పుడు కొత్త విగ్రహాన్ని కూడా మెచ్చుకోవడం విడ్డూరం. ఇదే అదనుగా ముఖ్యమంత్రి ఒక్కొక్కరిని చేరదీసి తమవైపు తిప్పుకొంటున్నారు. ఇప్పుడు భావజాలాలు ఉత్త ముచ్చట్లే. కాంగ్రెస్ చరిత్ర కూడా అవసరం లేదు. ప్రజా యుద్ధనౌక బిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిన పదవే ముఖ్యం. విప్లవ సాంస్కృతిక సంస్థ సారథి కాంగ్రెస్ మంత్రితో వేదిక పంచుకుంటారు. కవులు, కళాకారులకు దక్కే సత్కారాలు వారి హక్కు. అయితే ఎవరు ఇస్తే వారి భజన చేయడం వారికి శోభనివ్వదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎప్పుడూ ప్రతిపక్షంగా, ప్రజాపక్షంగా ఉండే తెలంగాణ రచయితలు, కళాకారులు, మేధావుల సంఖ్య తగ్గిపోతున్నది. ఇది తెలంగాణ స్ఫూర్తికి విరుద్ధం.

# శివ శివా ఏమిటీ దారుణం?



రాజకీయ కక్ష సాధింపులతోనే ఏడాది గడిపిన కాంగ్రెస్ పాలకులు, పాలనను గాలికి వదిలేశారు. దీంతో రాష్ట్రంలో అన్నిరంగాలూ సమస్యలతో నీల్గుతున్నాయి. రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి వేములవాడ ఆలయ కోడెల అక్రమ తరలింపు తాజా ఉదాహరణ. దక్షిణకాశీగా పేరుపొందిన వేములవాడ క్షేత్రంలో కొలువైన రాజరాజేశ్వరస్వామిని భక్తులు అభిమానంతో 'ఎములాడ రాజన్న'గా పిలుచుకుంటారు. పేదల దేవుడైన రాజన్నకు కోడెను కట్టేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. శివుడి వాహనం నంది కనుక రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో (ముఖ్యంగా రైతులు) కోల్లాగెలను తెచ్చి, రాజన్న సన్నిధిలో కట్టేసి వెళ్తారు. ఇలా కోడెల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో ఆలయాధికారులు వాటిని గుర్తింపు పొందిన గోశాలలకు, రైతులకు అందజేసేవారు. ఈ విధానం అక్రమార్కులకు ఆయుధంగా మారింది. అంతే వాటిని పక్కదారి పట్టించడం వారికి షరామామూలైంది. తప్పుడు పత్రాలు, తప్పుడు లెక్కలతో కోడెలు పక్కదారి పట్టడం, ఆలయ సిబ్బందే అక్రమార్కులకు సహకరించడం మరీ దారుణం. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ఇలాంటి అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఈ సమస్య నుంచి భక్తులను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం కోడెలను రైతులకే ఇవ్వాలనే నాటకాన్ని తెరపైకి తీసుకు వచ్చింది. ఇందుకోసం ఓ కమిటీ వేయడం, ఆ కమిటీ నామ మాత్రంగా వ్యవహరించడంతో ఈ నిబంధన నిర్వీర్యమైపోయింది. అయితే ఈ వివాదంలో ఓ మంత్రి పేరు తెరమీదకు రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఆ మంత్రి సిఫారసు మేరకే కోడెల కేటాయింపు జరిగినట్టు వార్తలు సైతం వెలుగుచూశాయి. నిందితులు బినామీ పేర్లతో కోడెలను సేకరించి, ఆ తర్వాత కబేళాకు అమ్మేస్తుండటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఈ గోల్‌మాల్‌పై సదరు మంత్రి సొంత జిల్లా వరంగల్‌లోని గీసుగొండలో కేసు నమోదు కావడమే అందుకు నిదర్శనం. ఈ ఘటనలో పోలీసులు ముగ్గురినీ అరెస్టు చేశారు. ఈ నిందితులు నకిలీ గోశాలలను సృష్టించడమే కాకుండా, రైతుల పేరిట పశువులను కబేళాలకు తరలించడం భక్తులను విస్మయ పరుస్తున్న విషయం. ఈ తతంగాన్ని ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్టుగా వ్యవహరించడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. కోడెల సంరక్షణా బాధ్యతలను చూసుకోవాల్సిన ప్రభుత్వం, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే కాకుండా తాజా ఘటనలపై ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేక నీళ్లు నములుతుండటం గమనార్హం. అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే ఉద్దేశం వారిలో ఏ కోశా నా కనిపించడం లేదు. విషయం బయటపడటంతో ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు జవాబు చెప్పకుండా సదరు మంత్రి తప్పించుకోచూడటం, విషయాన్ని బయటపెట్టిన సమాచార సాధనాలపై పోలీసులకు ఫిర్యాదు చేయడం విచిత్రం. ఏదేమైనప్పటికీ కోడెల తరలింపు వెనుక ఉన్న నిజానిజాలు బయటకురావాల్సి ఉన్నది. ప్రభుత్వం నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపించి బాధ్యులను వెంటనే శిక్షించాలి. తద్వారా భక్తుల విశ్వాసాల పట్ల తమకు ఏపాటి గౌరవం ఉన్నదో చాటుకోవాలి.

# భారం వారిపైనే




వాతావరణ మార్పులు.. ఈ భూమ్మీద ప్రతి ఒక్కరినీ ఏదో ఓ రకంగా ప్రభావితం చేస్తాయి. అయితే.. ఆ ప్రభావం అందరిమీదా సమానంగా ఉండటం లేదట. పురుషులతో పోలిస్తే, ఆడవాళ్లపైనే వాతావరణ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నదని పలు సర్వేలు చెబుతున్నాయి. పర్యావరణ మార్పుల వల్ల నేరుగా ప్రభావితమయ్యే వాటిలో మహిళలు నిర్వహించే పనులే ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలకు ఆహారం, నీరు, ఇతర సదుపాయాలను కల్పించడంలో మహిళలే కీలకంగా ఉంటారు. కరువులు, వరదలతో వనరుల కొరత ఏర్పడినప్పుడు.. మహిళలపై పనిభారం గణనీయంగా పెరుగుతుంది. ఇదేసమయంలో వారి ఆదాయం తగ్గడంతోపాటు అమ్మాయిల చదువులకూ తీవ్రమైన ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇక ఇంటిలోనూ అత్యంత కాలుష్యాన్ని కలుగజేసే పని ప్రదేశాల్లో మగ్గేదీ మహిళలే! ముఖ్యంగా.. వంటింట్లో తీవ్రమైన పొగ, కలుషిత ఇంధనాలను ఉపయోగించడం స్త్రీల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. వంటింట్లో పేలవమైన గాలి నాణ్యత కూడా వారిని ఇబ్బంది పెడుతున్నది. దీనివల్ల.. మహిళల్లో ముందస్తు కాన్పులు, తక్కువ బరువుండే పిల్లలు పుట్టడం లాంటి సమస్యలూ ఎదురవుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల 2050 నాటికి 15.8 కోట్లమంది మహిళలు, బాలికలు మరింత పేదరికంలోకి దిగజారుతారని యునైటెడ్ నేషన్ నివేదిక పేర్కొంది. 23.2 కోట్లమంది ఆహార భద్రతపై ప్రభావం పడుతుందనీ ఆందోళన వ్యక్తం చేసింది.

## అక్రమమని తెలిసే అనుమతులిచ్చారా నిర్మాణాలను కూల్చివేస్తే అధికారులే నష్టపరిహారం చెల్లించాలి

చెరువులు, కుంటలు వంటి జలవనరుల పరిధిలో భవన నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి.. ఇప్పుడు అవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తే ఎలాగని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. అక్రమమని తెలిసి కూడా అనుమతులు ఇచ్చి, ఇప్పుడు వాటిని కూల్చివేస్తే వాటికి నష్టపరిహారాన్ని అధికారులే చెల్లించాల్సి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇక మీదట అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో వాటికి అనుమతులు ఇచ్చిన సంబంధిత అధికారుల ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అనుమతులు ఉన్న వాటిని అక్రమ నిర్మాణాలని కూల్చివేస్తే వాటి బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరంలేదని స్పష్టంచేసింది. ప్రభుత్వం ప్రజా ధనాన్ని బాధితులకు పరిహారంగా చెల్లించడానికి వీల్లేదని చెప్పింది. అధికారుల తప్పులకు ప్రభుత్వ ధనాన్ని ఎందుకు చెల్లించాలని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారుల నుంచే పరిహారం మొత్తాన్ని రాబట్టాలని, వారి ఆస్తులను జప్తుచేస్తే జేజమ్మలు దిగొస్తారని వ్యాఖ్యానించింది. అధికారుల ఆస్తులను జప్తు చేస్తే అప్పుడు వాళ్లకు తాతలు కనిపిస్తారని కూడా వ్యాఖ్యానించింది. చెరువులు, కుంటలు వంటి జలవనరుల సంరక్షణ ముఖ్యమేనని, అయితే వాటి పరిధిలో, అదీ అధికారుల అనుమతులతో నిర్మాణాలు చేశాక ఇప్పుడు వాటిని అక్రమమని నోటీసులు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భవనాలకు అనుమతులిచ్చి తీరా అకడ నిర్మాణాలు పూర్తయ్యాక బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో అవి ఉన్నాయని, కూల్చివేస్తామని నోటీసులు జారీ చేయడంలో అధికారుల ఆంతర్యం ఏమిటని మండిపడింది.

**అనుమతులిచ్చిన అధికారుల మాటేమిటి?**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మంగర్షికుంట బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాల తొలగింపునకు నీటిపారుదల శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ సచిన్ జైస్వాల్ సహా ముగ్గురు పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నోటీసులు జారీచేస్తూ.. ఏడు రోజుల్లో బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారని తెలిపారు. అనుమతులు తీసుకొని నిర్మించుకున్న రేకుల ఇండ్లను కూల్చివేసేందుకు చర్యలు తీసుకోనున్నారని చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు స్పందిస్తూ.. అధికారుల అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేస్తామంటే ఎలాగని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధి తొమ్మిదో లేదా పదో మీటర్లు ఉంటుందని, నీటిపారుదల, పురపాలక శాఖలు, గ్రామ పంచాయతీ అధికారుల అనుమతులు తీసుకొని నిర్మించిన తర్వాత ఇప్పుడు అక్రమ నిర్మాణాలంటే ఎలాగని ప్రశ్నించింది. చెరువులను పరిరక్షించాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని, అదే సమయంలో అన్ని అనుమతులతో కట్టుకున్న నిర్మాణాలను కూల్చివేస్తే, మరి అనుమతులు ఇచ్చిన అధికారుల మాటేమిటని నిలదీసింది.




## 2024లో మల్టీబ్యాగర్లుగా మారిన 7 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 50 లోపే



సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు ఏకంగా 354 శాతం రిటర్న్లు అందించింది. ప్రస్తుతం షేరు ధర రూ. 35 గా ఉంది. గత 6 నెలల్లోనే 628 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,810 కోట్లుగా ఉంది.?సన్ షైన్ క్యాపిటల్ - స్టాక్ జనవరి నుంచి ఇప్పటివరకు 227 శాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ ధర రూ. 4 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 400 కోట్లుగా ఉంది.హిందుస్తాన్ మోటార్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 140 శాతం రిటర్న్లు ఇచ్చింది. ప్రస్తుతం షేరు దర రూ. 38 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 804 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 48.60 గా ఉంది.విపుల్ ఎఱజూబశ్రీఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు 137 శాతం లాభాలు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 41 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 491 కోట్లుగా ఉంది.పాలిటెక్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 112 శాతం రిటర్న్లు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 12 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 315 కోట్లుగా ఉంది.?పీవీపీ వెంచర్స్ -ఈ స్టాక్ 2024 లో 102 శాతం రిటర్న్లు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 29 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 740 కోట్లుగా ఉంది.విన్ ట్రాన్ ఇన్ఫర్మాటిక్స్ - ఈ స్టాక్ ఈ ఏడాది 101 శాతం రిటర్న్లు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 30 ధర వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 235 కోట్లుగా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్స్ రికమండేషన్ కాదు. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు.

## రానున్న రోజుల్లో 36 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 5 మిడ్ క్యాప్ స్టాక్స్




విభిన్న రంగాలకు చెందిన ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 36 శాతానికిపైగా రిటర్న్లు అందించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలు కింది కథనంలో..ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 37 శాతం వరకు వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటి పనితీరు గత నెలతో పోల్చితే మెరుగుపడినట్లు తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన ఈ స్టాక్స్ కు సంబందించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిగేట్ వే దిస్త్రిపార్క్స్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 36.5 శాతం వరకు పెరగవచ్చని 13 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.9 శాతం రిటర్న్లు అందించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5,199 కోట్లుగా ఉంది. ఇది లాజిస్టిక్ కంపెనీ. ముంబై కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం షేరు ధర రూ. 108 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 121 గా ఉంది.యూటీఐ ఏఎంసీఈ స్టాక్ రాబోయే రోజుల్లో 27.2 శాతం వరకు వృద్ధి చెందే అవకాశం ఉందని 12 మంది అనలిస్టులు అంచనా వేస్తున్నారు. దీనికి హెూల్డ్ రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 37.4 శాతం రిటర్న్లు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 11,408 కోట్లుగా ఉంది. ఇది మ్యూచువల్ ఫండ్ కంపెనీ. ప్రస్తుతం షేరు ధర రూ. 921 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 651 గా ఉంది.గ్రీన్ లామ్ ఇండస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 24.8 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 10 మంది అనలిస్టులు భావిస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.4 శాతం లాభాలు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 6,843 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ అలంకరణ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రస్తుతం షేరు ధర రూ. 584 వద్ద ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 637 గా ఉంది.కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 22.5 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ముగ్గురు అనలిస్టులు అంచనా వేస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 161.9 శాతం రిటర్న్లు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 15,989 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ ఇంజిన్లు, జెన్ సెట్లు, పంపు సెట్లు, ఇతర విడి భాగాల తయారీలో నిగమ్నమై ఉంది. ప్రస్తుతం షేరు ధర రూ. 1,354 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,365 గా ఉంది.సంబంధిత వార్తలు గతేడాది అక్షయ తృతీయ నుంచి ఈ అక్షయ తృతీయ వరకు మల్టీబ్యాగర్ రిటర్న్లు ఇచ్చిన గోల్డ్ స్టాక్స్..అదిరిపోయే లాభాలు ఇచ్చిన టాటా స్టీల్ మద్దతు గల పెన్నీ స్టాక్.. 2024లోనే 148 శాతం రిటర్న్లు.. ఒక్క వారంలోనే 15 నుంచి 80 శాతం వరకు పెరిగిన 8 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 5 లోపే..ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 15.9 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఇద్దరు అనలిస్టులు భావిస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 15.6 శాతం రిటర్న్లు ఇచ్చింది కంపెనీ మార్కెట్ విలువ రూ. 7,822 కోట్లుగా ఉంది. షేరు ధర ప్రస్తుతం రూ. 837 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 837 గా ఉంది.గమనిక: ఇది కేవలం విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. ఎకనామిక్ టైమ్స్ స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని సూచించదు. స్టాక్స్ లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

## మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు ఏమౌతుందో తెలుసా..? ఆధార్ క్లోజ్ చేయవచ్చా.




బ్యాంకుకు వెళ్లాలన్నా, రైలు టిక్కెట్టు కొనాలన్నా మనం ముందుగా చూసేది ఆధార్ కార్డు ఉందా లేదా అన్నదే. ఆధార్ కార్డ్ మన గుర్తింపుతో పాటు ముఖ్యమైన పత్రం.ఇది లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వేతర పనులు జరగడం లేదు. అయితే ఒక వ్యక్తి చనిపోతే అతని ఆధార్ కార్డును ఎవరూ దుర్వినియోగం చేయకుండా ఎలా చేయాలి. ఆధార్ కార్డును సరెండర్ చేయవచ్చా లేదా మూసివేయవచ్చా? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆధార్ కార్డ్‌పై వ్రాసిన 12 అంకెల ప్రత్యేక సంఖ్య, పేరు, చిరునామా, వేలిముద్ర వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆధార్ కార్డు గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. తద్వారా ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఆధార్ కార్డుకు ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మరణించిన వ్యక్తి ఆధార్ కార్డును సరెండర్ చేయాలా లేదా మూసివేయాలా? టాప్ వేరియంట్.. కొనేముందు ఇవి తెలుసుకోండి!ఆధార్ కార్డును జారీ చేస్తుంది. మీరు మైనర్లు, నవజాత శిశువుల కోసం కూడా ఆధార్ కార్డును తీసుకోవచ్చు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని ఆధార్ కార్డును సరెండర్ చేయడం లేదా మూసివేయడం గురించి ఇంకా ఎటువంటి నియమాలు రూపొందించబడలేదు. అంటే మీరు మీ ఆధార్ కార్డును సరెండర్ చేయలేరు లేదా రద్దు చేయలేరు.అయితే ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచడానికి ఆధార్ లాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.ఆధార్ కార్డును లాక్ చేసిన తర్వాత దానిని ఉపయోగించలేరు. ఆధార్ కార్డును ఉపయోగించాలంటే ముందుగా దాన్ని అన్‌లాక్ చేయాలి. మీ కుటుంబంలో ఎవరైనా చనిపోతే మీరు అతని ఆధార్ కార్డును లాక్ చేయవచ్చు లేదా ఆధార్ కార్డ్‌ను ఎవరూ దుర్వినియోగం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

## ఎంసీఎక్స్‌లో తగ్గిన బంగారం ధర.. ఇక గోల్డ్ రేట్లు దిగొస్తాయా? నిపుణుల మాటేంటి?



బంగారం ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇవాళ ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు అర శాతం మేర దిగివచ్చాయి. మరి దేశీయంగా గోల్డ్ రేట్లు ఇక దిగివస్తాయా? వరుసగా తగ్గుదల నమోదవుతుందా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఓసారి తెలుసుకుందాం. మంగళవారం మే 21వ తేదీన దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. స్పాట్ మార్కెట్ల నుంచి తగ్గిన డిమాండ్, బలహీనమైన ప్రపంచ మార్కెట్ల సంకేతాలు ఇందుకు కారణంగా తెలుస్తోంది. మరోవైపు.. అమెరికా డాలర్ విలువ పెరగడంతో బులియన్ అనేది సేఫ్ హెవవెన్ అంచనాలను తగ్గించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ హై నుంచి దిగివచ్చాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు ఇక తగ్గుముఖం పడతాయా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు?మరోవైపు.. బుధవారం విడుదల కానున్న ఫెడరల్ రిజర్వ్ చివరి పాలసీ మీటింగ్ నిర్ణయాల కోసం పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలి కాలంలో బంగారం ధరలను పెంచే ప్రధాన కారణాలలో ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు ఒకటిగా చెప్పవచ్చు. దాంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, స్థూల ఆర్థిక అనిశ్చితులు సైతం బంగారం ధర ఈ ఏడాది రికార్డు స్థాయిలను తాకేందుకు దోహదపడ్డాయి. దేశీయ మార్కెట్లో జూన్ 5 డెలివరీలకు సంబంధించిన ఎంసీఎక్స్ గోల్డ్ ధర ఉదయం 11 గంటలకు 0.64 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.73,892గా నమోదైంది.మరి ఎంసీఎక్స్ మార్కెట్లో ధరలు తగ్గిన క్రమంలో బంగారం కొనుగోలుదారుల వ్యూహాలు ఏమిటి? నిపుణులు ఏం చెబుతున్నారు? అంటే రానున్న రోజుల్లోనూ బంగారం ధరల్లో అస్థిరత కొనసాగవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంటే మరి కొన్ని రోజుల పాటు హెచ్చుతగ్గులు కొనసాగుతాయని అర్థమవుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు సోమవారం రోజున ఔన్సుకు 2454 డాలర్ల ఆల్ టైమ్ హై నుంచి దిగివచ్చినట్లు కోటక్ సెక్యూరిటీస్ సీనియర్ మేనేజర్ కన్యాంత్ ఛైన్వాలా తెలిపారు. ఫెడ్ అధికారుల వ్యాఖ్యలు బంగారం ధరల తగ్గింపునకు కారణమైనట్లు చెప్పారు.

## జాగ్రత్త నాన్ స్టిక్ వంటసామాన్లు వాడితే డేంజర్..





ప్రస్తుతం చాలామంది ఇంట్లో ఉన్న కిచెన్లు అద్దంలా మెరుస్తున్నాయి. ఎందుకంటే కిచెన్ లో ఎక్కువగా నాన్ స్టిక్ పాత్రలే వాడుతున్నారు. ఇవి వాడటం వల్ల బౌల్స్ క్లీన్ చేయడం ఈసీ, ఫుడ్ ఆయిల్ కూడా ఆదా అవుతుంది.కానీ.. వీటి వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తేల్చి చెప్తోంది. హై టెపరేచర్ లో నాన్ స్టిక్ పై వంట చేసినప్పుడు అందులో నుంచి టాక్సిన్స్ విడుదల అవుతాయని %×జవీ=% హెచ్చరిస్తుంది.నాన్ స్టిక్ పాత్రలతో ఈ రోగాలు వస్తాయినాన్ స్టిక్ ప్యాన్ పై ఉన్న టెఫ్లాన్ కోట్టింగ్ అరిపోయినట్లైతే వాటిని వాడకూదని తాజాగా %×జవీ=% మార్గదర్శకాలు విడుదల చేసింది. నాన్?స్టిక్ పాత్రలను ఉపయోగించడం వల్ల క్యాన్సర్, సంతానోత్పత్తి, శరీర నొప్పులు, హార్మోన్లలో అసమతుల్యత, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది.మనం యూజ్ చేసే నాన్?స్టిక్ పాత్రలను పాలీ టెట్రాఫ్లోరో ఎథిలిన్(%ూఖీజు%) అనే పదార్థంతో తయారుచేస్తారు. ఈ పదార్థాన్నే టెఫ్లాన్ అని కూడా పిలుస్తారు. కార్బన్, ఫ్లోరిన్ పరమాణువులతో టెఫ్లాన్ అనే సింథటిక్ రసాయన పదార్థం తయారవుతుంది. దీన్ని అడుగు భాగాన పోతగా పోసి నాన్?స్టిక్ పాత్రలను తయారు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. ఆ విధంగా తయారుచేసిన నాన్?స్టిక్ పూతపై ఏ చిన్న గీత పడినా టెఫ్లాన్ కోటింగ్ నుంచి విష వాయువులు, డేంజర్స్ కెమికల్స్ కుక్ చేసుకునే పదార్థాల్లో కలుస్తాయని ఇండియన్ కౌన్సిల్ ఆప్ మెడికల్ రీసెర్చ్ పరిశోదనలో తేలింది. ఒక్క గీత నుంచి 9,100 మైక్రోప్లాస్టిక్ రేణువులు రిలీజ్ అవుతాయని ఐసీఎంఆర్ పేర్కొంది.ప్రమాదాన్ని తగ్గించాడనికి జాగ్రత్తలు:- ఖాళీ ప్యాన్ ను ఎక్కువ సేపు వేడి చేయొద్దు. ఇలా చేస్తే టెఫ్లాన్ పూత త్వరగా కరిగిపోతుంది.- వీలైనంత తక్కువ మంటపై వంటచేసుకోవాలి. 170 డిగ్రీస్ సెల్సియస్ కంటే ఎక్కవ టెంపరేచర్ లో వేడి చేస్తే నాన్ స్టిక్ డేంజరెస్ వాయువులను విడుదల చేస్తుంది.- ఎటువంటి రసాయన పూతలు లేని గ్రానైట్ పాత్రలు, మట్టిపాత్రలు, ఫుడ్ గ్రేడ్ స్టైయిన్‌లెస్ స్టీల్, లేని సిరామిక్ పాత్రలు వంట చేసుకోవడానికి బెస్ట్ అని ఐసీఎంఆర్ చెప్తోంది.- నాన్ స్టిక్ కోటింగ్ ను డ్యామేజ్ ( గీతలు) అయ్యేందుకు కారణమైయ్యే మెటల్ స్పూన్స్, స్టీల్ గంటెలు వాడకుండా సిలికాన్, చెక్క గరిటెలను ఉపయెగించండి.- నాన్ స్టిక్ కోటింగ్ అరిగిపోయిన ప్యాన్స్, బౌల్స్ కు బదులు కొత్త పాత్రలు వాడాలి.

## ప్రపంచాన్నే వణికిస్తున్న ఒకే ఒక చిన్న కీటకం.. డైనోసార్లకంటే భయంకరంగా




కొన్ని విషయాలు వినడానికి సింపుల్‌గా అనిపిస్తుంటాయి కానీ.. అవి మాత్రమే తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని సమస్యలు ఇతరులు చెప్తుంటే విని ఓష్..అంతేనా.. అనుకుంటాం కానీ.. వాటి బాధ ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నవారికే బాగా అర్థం అవుతుంది. ప్రజెంట్ బొద్దింకల విషయంలోనూ అదే జరుగుతోంది. చూడటానికి చిన్నగానే ఉండే ఈ కీటకాలు ఇండ్లల్లో, ఆఫీసుల్లో తిరగాడుతూ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. వాటిని పారదోలడానికి ఎంత ప్రయత్నించినా చాలామంది విఫలం అవుతున్నారు. ఎందుకిలా?శరీర నిర్మాణంలోనే ప్రత్యేకతలుప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కీటకాల్లో బొద్దింకలు ఒకటి. పరిమాణంలో చిన్నవే అయినా ఇవి అన్ని రకాల పర్యావరణ, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ మనగలుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు, సబ్బులు, వాల్ పేపర్, పెయింట్, టపాసుల జిగురు, గుడ్డ ముక్కలు, బుక్ బైడింగ్‌లు, కేబుల్ వైర్లు.. ఇలా ప్రతిదీ వీటికి ఆహారంగా ఉపయోగపడుతుంది. దీంతోపాటు బొద్దింకలు తమ శరీర నిర్మాణంలోనే ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు కలిగి ఉంటాయని చెప్తున్నారు. అందుకే ఎవరైనా బొద్దింకల పట్టుకున్నప్పటికీ ఆ సందర్భంలో అవి పట్టుకున్న కాళ్ల భాగం నుంచి తమ శరీరాన్ని తెంచేసుకొని పారిపోతాయి. తర్వాత వాటికి కొత్త కాళ్లు కూడా వస్తాయి.డైనోసార్లకంటే కంటే బలమైనవి!శత్రువుల నుంచి, ప్రకృతి వైపరీత్యాల నుంచి తమను తాము రక్షించుకునే ఈ ప్రత్యేక లక్షణాలు బొద్దింకలలో సహజంగానే ఉంటున్నాయి. కాబట్టి అవి డైనోసార్లకంటే బలవంతమైనవని, భూమిపై అణుయుద్ధం జరిగినప్పటికీ అవి మనుగడసాగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటువంటి శారీరక లక్షణాల మూలంగానే పురాతన కాలంలో గ్రహశకలాలు భూమిని ఢీకొన్నప్పుడు, డైనోసార్లు నశించాయి కానీ బొద్దింకలు మాత్రం మనుగడ సాగించాయని చెప్తున్నారు.పరిస్థితులకు అనుగుణంగా..ఎటువంటి వెదర్‌లో అయినా తట్టుకోగలిగేలా బొద్దింకలు తమ శరీరాలను కుదించుకుంటాయి. పైగా వాటి శరీరాలు చదునుగా ఉంటాయి. దీని కారణంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఈజీగా తప్పించుకోగలుగుతాయి. ఎండ, వాన, వివిధ పరిస్థితుల్లో తాకిడి, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు సంభవించినప్పుడు చాలా జంతువులు ఇబ్బంది పడుతుంటాయి. వాటికి తలదాచుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ బొద్దింకలకు ఆ ప్రాబ్లం అస్సలు ఉండదు. అవి ఏ పరిస్థితుల్లోనైనా చిన్న ఆకుచాటునో, నేల పగుళ్లలోనో ఆశ్రయం పొందుతాయి.ప్రమాదాన్ని పసిగట్టగానే..ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని పసిగట్టగానే అవి తమ శరీరాన్ని కుంచింపజేసుకుని గుండ్రంగా ముడుచుకుంటాయి. అందుకే ప్రస్తుతం విపరీతమైన చలి ప్రాంతమైన అంటార్కిటికాలో మినహా ప్రపంచ వ్యాప్తంగా బొద్దింకలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. అంటార్కిటికా వాతావరణంలో కూడా మూడు రోజులు బతికేస్తాయట. శాస్త్రవేత్తల ప్రకారం.. బొద్దింకలు 35 మిలియన్ సంవత్సరాల నుంచి ఈ భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. వీటిని శాశ్వతంగా ఎలా నివారించాలో ఇప్పటికీ పరిష్కారంలేని సమస్యగానే మిగిలిపోయింది.

## 6 నెలల్లోపే జీవిత కాల గరిష్టానికి బీఎస్ఈ.. 5 లక్షల కోట్ల డాలర్లకు ఎం-క్యాప్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం సరికొత్త రికార్డు నమోదు చేశాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.414.75 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్స్ విక్రయిస్తున్నా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది.2023 నవంబర్ 29 నాటికి బీఎస్ఈ లిస్టె కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4 లక్షల కోట్ల డాలర్ల మార్కును దాటింది. కేవలం ఆరు నెలల్లోపే బీఎస్ఈ ఎం-క్యాప్ లక్ష కోట్ల డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ ఆల్ టైం గరిష్టానికి 250 పాయింట్ల దూరంలో నిలిచింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ ఇండెక్సులు కొత్త గరిష్టాలకు దూసుకెళ్లాయి.దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు, అత్యంత సంపన్నుల (హెచ్ఎన్ఐఎస్) మద్దతుతో స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీసింది. ఈ నెలలో దలాల్ స్ట్రీట్ నుంచి రూ.28 వేల కోట్ల లోపు విలువైన స్టాక్సను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారుమెటల్, పవర్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. ఎనిమిది సెషన్లలో బీఎస్ఈలో ర్యాలీ కొనసాగింది. ఫలితంగా ఇన్వెస్టర్ల సంపద రూ.21.27 లక్షల కోట్లు పెరిగింది. గత మార్చి 13 నుంచి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.372.17 లక్షల కోట్ల నుంచి రూ.42.46 లక్షల కోట్లు పెరిగింది.మంగళవారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 73,842.96 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైంది. అంతర్గత ట్రేడింగ్‌లో 74,189.19 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి 73,762.37 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 52.63 పాయింట్లు కోల్పోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.05 పాయింట్ల లబ్ధితో 22,529.05 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ 83.31 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.

## జియో యూజర్లకు అంబానీ గుడ్‌న్యూస్ అతి తక్కువ ధరల్లోనే జియో 5జీ స్మార్ట్ ఫోన్




రిలయన్స్ జియో ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనమే. టెలికం రంగంలో దూసుకుపోతున్న జియో.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసకోబోతోంది. జియో నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుంది.5 స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ ర్యామ్‌తో వస్తుంది. అంతేకాకుండా 128జీబీ, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజీతోఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 16-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాను, 6-మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5000%పాూష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంటుంది. మీరు 33 ఫాస్ట్ ఛార్జర్‌ని ఉపయోగించి సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ పూర్తిగా ఛార్జ్ చేయడానికి 30 నిమిషాలు మాత్రమే పడుతుందట. 2 రోజుల వరకు ఛార్జింగ్ వస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే గురించి మాట్లాడినట్లయితే, ఇది 5.5 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. దీనిలో మీరు 4 నాణ్యతతో వీడియోలను సులభంగా చూడవచ్చు.ఇప్పుడు చాలా మంది స్మార్ట్‌ఫోన్ ఎప్పుడు లాంచ్ అవుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అధికారిక లాంచ్ తేదీ ఇంకా ప్రకటించలేదు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ స్మార్ట్‌ఫోన్ జూన్ రెండవ లేదా మూడవ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని, విడుదల తేదీని కూడా పొందవచ్చు.ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కూడా త్వరలో వెల్లడి కానుంది. అయితే ఈ ఫోన్ విడుదల సమయంలో రూ.3000 వరకు ఉండే అవకాశం కనిపిస్తోంది.

## ఆడీ నుంచి క్యూ7 బోల్డ్ ఎడిషన్ ఆవిష్కరణ..!




ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఎ ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి తన క్యూ7 ఎస్‌యూవీ కారులో స్పెషల్ ఎడిషన్ 'చిరిస్టెన్డ్ ఆడి క్యూ7 బోల్డ్ ఎడిషన్' కారును ఆవిష్కరించింది. ఈ కారు ధర రూ.97.84 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఆడీ క్యూ7 బోల్డ్ ఎడిషన్ కారు బ్లాక్ స్టైలింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ అండ్ రేర్‌లో బ్లాక్డ్ ఔట్ ఆడి రింగ్స్ తోపాటు గ్లాస్ బ్లాక్ ఫ్రంట్ గ్రిల్లె , బ్లాక్ విండో, ఓఆర్వీఎంస్, రూఫ్ రెయిల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉంటాయి. ఈ కారు నాలుగు ఎక్స్‌టీరియర్ రంగులు గ్లాసియర్ వైట్, మైథోస్ బ్లాక్, నవర్రా బ్లూ, సమురాయ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఈ కారు లిమిటెడ్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.ఇంకా క్యాబిన్‌లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ 19-స్పీకర్ బీ అండ్ ఓ సౌండ్ సిస్టమ్, ఫోర్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పార్క్ అసిస్ట్ ప్లస్, 360 డిగ్రీ కెమెరా, పనోరమిక్ సన్ రూఫ్, అంబియెంట్ లైటింగ్ తదితర ఫీచర్లు జత చేశారు. ఈ కారు ఏడు వేర్వేరు డ్రైవ్ మోడ్స్‌లో లభిస్తుంది. 3.0 లీటర్ల టర్బో చార్జ్‌డ్ వీ6 ఇంజిన్ విత్ 48వాట్ల మైల్డ్ హైబ్రీడ్ సిస్టమ్, హైబ్రీడ్ పవర్ ట్రైన్ సెటప్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 335 బీహెచ్పీ విద్యుత్, 500 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, బ్రాండ్ ఐకానిక్ క్వాట్రో ఆల్ వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యూడీ) సిస్టమ్ ద్వారా అన్ని వీల్స్‌కు పవర్ సరఫరా చేస్తుంది.

## నేలకు జారిపడ్డ పసిడి ధర.. ఒక్కరోజే రూ.6,500 తగ్గుదల, కొనుక్కోండి

పసిడి వరుస దూకుడుకు నేడు కళ్లెం పడింది. నిన్న ఇరాన్ అధ్యక్షుడి మృతితో అకస్మాత్తుగా పెరిగిన పసిడి ధరలు నేడు తిరిగి చల్లబడ్డాయి.నేడు ధరల్లో భారీ పతనం కొనసాగటం భారతీయ పసిడి ప్రియులను సంతోషానికి గురిచేసింది. దీంతో అనేక మంది మళ్లీ రేట్లు పెరగకముందరే షాపింగ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు.22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు నేడు నిన్నటితో పోల్చితే రూ.6,000 క్షీణతను నమోదు చేసింది. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు ధర.. చెన్నైలో రూ.6,860, ముంబైలో రూ.6,830, ఢిల్లీలో రూ.6,845, కలకత్తాలో రూ.6,830, బెంగళూరులో రూ.6,830, కేరళలో రూ.6,830, వడోదరలో రూ.6,835, జైపూరులో రూ.6,845, లక్నోలో రూ.6,845, నాశిక్ లో రూ.6,833, అయోధ్యలో రూ.6,845, బళ్లారిలో రూ.6,830, గురుగ్రాములో రూ.6,845, నోయిడాలో రూ.6,845గా కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే రూ.6,500 భారీ క్షీణతను నేడు నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రధాన నగారాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే గ్రాముకు.. చెన్నైలో రూ.7,484, ముంబైలో రూ.7,451, ఢిల్లీలో రూ.7,466, కలకత్తాలో రూ.7,451, బెంగళూరులో రూ.7,451, కేరళలో రూ.7,451, వడోదరలో రూ.7,456, జైపూరులో రూ.7,466, లక్నోలో రూ.7,466, నాశిక్ లో రూ.7,454, అయోధ్యలో రూ.7,466, బళ్లారిలో రూ.7,451, గురుగ్రాములో రూ.7,466, నోయిడాలో రూ.7,466గా ఉన్నాయి.ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6,830గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7,451 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,900 తగ్గి రూ.99,000 వద్ద కొనసాగుతోంది.

# సరికొత్త శిఖరాలకు సూచీలు



## 23,000కు చేరువలో నిఫ్టీ
## మళ్లీ 75,000 ఎగువన సెన్సెక్స్
## మార్కెట్లకు ఆర్‌బీఐ డివిడెండ్ జోష్

ముంబై: స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సరికొత్త ఉన్నత శిఖరాలను అధిరోహించాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో డివిడెండ్ ప్రకటించడం మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం పెంచింది. బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లలో మదుపరులు భారీగా కొనుగోళ్లు జరిపారు. దాంతో సెన్సెక్స్ 1,196.98 పాయింట్ల లాభంతో 75,418.04 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠ ముగింపును నమోదు చేసింది. ఈ జనవరి 29 తర్వాత ఒక రోజులో సూచీకిది అతిపెద్ద లాభం. అంతేకాదు, ఒకదశలో సెన్సెక్స్ 1,278.85 పాయింట్ల వరకు ఎగబాకి 75,499.91 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డునూ నమోదు చేసింది. నిఫ్టీ విషయానికొస్తే ఒకదశలో 395.8 పాయింట్లు పెరిగి 22,993.60 వద్ద సరికొత్త ఇంట్రాడే గరిష్ఠాన్ని, చివరికి 369.85 పాయింట్ల లాభంతో 22,967.65 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును నమోదు చేసింది. కొనుగోళ్ల జోరుతో బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.28 లక్షల కోట్లకు పైగా పెరిగి సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయి రూ.420.22 లక్షల కోట్లకు (5.05 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. అలాగే, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటైజేషన్ తొలిసారిగా 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.416.57 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఛానల్ ఫాలో అవ్వండి30లో 27 లాభపడ్డాయ్.. : సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 27 లాభపడ్డాయి. ఎల్ అండ్ టీ షేరు 3.64 శాతం వృద్ధితో సూచీ టాప్ గెయి నర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకీ షేర్లు సైతం మూడు శాతానికి పైగా పెరిగాయి.

### అదానీ షేర్లు జిగేల్

వరుసగా రెండో రోజూ అదానీ గ్రూప్ షేర్లు ర్యాలీ తీశాయి. గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 8 శాతం పుంజుకుంది. ఈ కంపెనీని సెన్సెక్స్‌లో చేర్చవచ్చన్న అంచనాలు ఇందుకు దోహదపడ్డాయి. కాగా, ఎన్‌డీటీవీ 7.56 శాతం, అదానీ పోర్ట్స్ 4.72 శాతం, ఏసీసీ 2.86 శాతం, అదానీ పవర్ 2.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2.30 శాతం, అంబుజా సిమెంట్స్ 2.09 శాతం, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.23 లక్షల కోట్లకు చేరుకుంది. బుధవారం గ్రూప్ మార్కెట్ క్యాప్ 20,000 కోట్ల డాలర్ల (రూ.16.9 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది.

### సెన్సెక్స్‌లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్

తొలిసారిగా అదానీ గ్రూప్ కంపెనీ సెన్సెక్స్‌లో చోటు దక్కించుకోబోతోంది. సెన్సెక్స్ జాబితా నుంచి విప్రోను తొలగించి, దాని స్థానంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను చేర్చే అవకాశం ఉంది. శుక్రవారం నిర్వహించనున్న అర్ధ వార్షిక సమీక్షలో బీఎస్‌ఈ ఈ విషయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. జూన్ 21న సెన్సెక్స్ కంపెనీల సర్దుబాటు అమలులోకి రానుంది.

### గో డిజిట్ షేరు తొలిరోజు వృద్ధి 12 శాతం

గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గురువారం షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ చేసింది. ఐపీఓ ధర రూ.272తో పోలిస్తే, బీఎస్‌ఈలో కంపెనీ షేరు 3.34 శాతం ప్రీమియంతో రూ.281.10 వద్ద లిస్టయింది. ఒకదశలో 15.44 శాతం వరకు పెరిగి రూ.314 స్థాయికి చేరిన షేరు ధర చివరికి 12.40 శాతం లాభంతో రూ.305.75 వద్ద ముగిసింది. తొలిరోజు ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ మార్కెట్ విలువ రూ.28,043.46 కోట్లుగా నమోదైంది.

### భారీగా తగ్గిన బంగారం, వెండి

దేశీయంగా బంగారం ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర గురువారం రూ.1,050 తగ్గి రూ.73,550 వద్దకు దిగివచ్చింది. కిలో వెండి సైతం రూ.2,500 తగ్గుదలతో రూ.92,600కు పరిమితమైంది. అంతర్జాతీయంగా వీటి ధరలు తగ్గడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ కమోడిటీ ఎక్స్ఛేంజ్ సెంటర్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం మళ్లీ 2,400 డాలర్ల దిగువకు పడిపోయింది. ఒకదశలో రేటు 42 డాలర్లు తగ్గి 2,375 డాలర్ల వద్ద ట్రేడైంది. వెండి సైతం 30.80 డాలర్లకు దిగివచ్చింది.

### స్టెరిలైట్ వ్యాపార విభజనకు ఆమోదం

విద్యుత్ సరఫరా వ్యాపారాన్ని విభజించేందుకు తమ వాటాదారులు ఆమోదం తెలిపారని స్టెరిలైట్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (ఎస్‌టీపీఎల్) వెల్లడించింది. విభజించిన ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని స్టెరిలైట్ గ్రిడ్ 5 లిమిటెడ్‌లో చేర్చనున్నారు. గ్లోబల్ ప్రొడక్ట్స్, ఈపీసీ సేవల విభాగాలు మాత్రం ఎస్‌టీపీఎల్ పరిధిలో కొనసాగనున్నాయి.

# శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె!!




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది.శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు.సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు.3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల స?మ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది.కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత చైర్మన్, ప్రస్తుత అధినేత జే వై లీ తండ్రి లీ కున్ హీ యూనియన్లు ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు. ఇప్పుడు నేషనల్ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ అనేది సుమారు 28,000 మందికి పైగా కార్మికులతో కంపెనీ యూనియన్లలో కెల్లా అతి పెద్దది.

# ఇండిగో లాభాలు రెట్టింపు




ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తేఇండిగో లాభాలు రెట్టింపున్యూఢిల్లీ: ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 26 శాతం మాత్రమే పెరిగినా, నికర లాభం మాత్రం మాత్రం రెండు రెట్లకుపైగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.71,200 కోట్ల ఆదాయంపై రూ.8,172.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ లాభాలు నమోదు చేసినట్టు కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రద్దీగా ఉండే మార్గాల్లో బిజినెస్ క్లాస్ ప్రవేశపెట్టబోతున్నట్టు కంపెనీ తెలిపారు.

## మా కంపెనీకి జీతాలు పెరిగినయ్..'
# ఉద్యోగులకు ఎయిర్ ఇండియా

ఎయిర్ ఇండియా ఉద్యోగులకు ఆ కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా గురువారం తన ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును ప్రకటించింది.అలాగే పైలట్లకు వార్షిక పనితీరు బోనస్‌ను కూడా ప్రవేశపెట్టింది.వార్షిక జీతాల పెంపు ఏప్రిల్ 1,2024 నుంచి అమలు కానున్నట్లు ఎయిర్ ఇండియా సీహెచ్‌ఆర్ఓ రవీంద్ర కుమార్ జీపీ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ వ్యక్తిగత పనితీరు ఆధారంగా బోనస్ ప్రకటిసున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో, ఎయిర్‌లైన్ వృద్ధి, పరివర్తనకు బలమైన పునాదులు వేయడంలో కీలక మైలురాళ్లను సాధించిందని %జుఎ=ా% రవీంద్ర కుమార్ తెలిపారు. ప్రయాణంలో భాగంగా, ఎయిర్ ఇండియా సమకాలీన వార్షిక పనితీరు అంచనా ప్రక్రియ రైజ్‌ను ప్రవేశపెట్టిందని.. ఉద్యోగుల కోసం సరళీకృత, మార్కెట్-పోటీ, ఉత్పాదకత-ఆధారిత పరిహార నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కాగా 2023లో, వారసత్వ ఉద్యోగులకు పరిహారం, ఒప్పంద పునర్నిర్మాణం మాత్రమే జరిగింది.2022 చివరిలో ప్రకటించిన ఐదు సంవత్సరాల పరివర్తన ప్రణాళిక కింద ఎయిర్ ఇండియా ఎయిర్‌లైన్స్ తనను తాను పునరుద్ధరించుకునే ప్రక్రియలో ఉంది. రెండేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థను టాటా గ్రూప్ టేకోవర్ చేసినప్పటి నుంచి ఎయిర్ ఇండియా సిబ్బందికి ఇది తొలి మదింపు ప్రక్రియఉద్యోగులలో పనితీరు-ఆధారిత, ప్రతిభ ఆధారిత గుర్తింపు సంస్కృతిని పెంపొందించడానికి పెద్ద ప్రయత్నాలలో భాగంగా ప్రతిభను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఎయిర్ ఇండియా వేతన పెంపులను అందజేస్తోందని ఒక నివేదిక పేర్కొంది.కొత్త పనితీరు నిర్వహణ వ్యవస్థ (%=అంవ:ూ×%) ఆధారంగా వార్షిక అంచనాలు, గ్రౌండ్ స్టాఫ్, క్యాబిన్ సిబ్బంది, పైలట్‌లతో సహా డిసెంబర్ 31, 2023కి ముందు చేరిన ఉద్యోగులందరికీ అందించింది కంపెనీ. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో దాదాపు 18,000 మంది ఉద్యోగులు ఉన్నారు.ఎయిర్ ఇండియా ప్రయాణికులకు ఊరట..విధుల్లో చేరిన సిబ్బంది2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిక్స్‌డ్ పే పెరగడంతో పాటు, కంపెనీ, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఎయిర్‌లైన్ తన పైలట్‌లకు వార్షిక లక్ష్య పనితీరు బోనస్‌ను ప్రవేశపెట్టినట్లు నివేదిక పేర్కొంది.టాటా గ్రూప్‌లో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కనెక్ట్ (గతంలో ఎయిర్ ఏషియా ఇండియా), విస్తారా అనే నాలుగు విమానయాన సంస్థలు ఉన్నాయి.

# దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం తాజా అధ్యయనంలో వెల్లడి



కాలం మారుతున్నా కొద్ది ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలిసి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్యయనం చేసింది.2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్యయనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్లడైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగుమతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది.స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120 శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియోగదారులు 99.35% ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.కేరళ (53.5%), గోవా (36.2%) రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు.భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని %×జూ=% డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

# ఇక టాటాసన్స్ కంట్రోల్‌లోనే 'టాటా ప్లే'..!




టాటా సన్స్ అనుబంధ సంస్థ టాటా ప్లేలో తన వాటాను పెంచుకున్నది. మరోవైపు ఇందులో భాగస్వామ్య సంస్థగా ఉన్న మరో ఎంటర్ టైన్ మెంట్ సంస్థ డిస్నీ.. టాటా ప్లేలో పూర్తి వాటాలను టాటా సన్స్‌కు అప్పగించేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, అమెరికా కేంద్రంగా పని చేస్తున్న వాల్ట్ డిస్నీ.. భారత్‌లో తన కార్యకలాపాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ సారథ్యంలోని జియోలో విలీనం చేస్తున్నది. ఆ వ్యాపారాలపై కేంద్రీకరించేందుకే టాటా ప్లేలోని తన పూర్తి వాటాలను డిస్నీ వదిలేసుకున్నది.టాటా ప్లేలో టాటా సన్స్ తన వాటాను గత నెలలో 70 శాతానికి పెంచేసుకున్నది. సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటా సొంతం చేసుకుంది. దీని తర్వాత టాటా ప్లే, టాటా గ్రూప్ మధ్య 70:30 జాయింట్ వెంచర్ గా మారిపోయింది. తాజాగా చేసుకున్న ఒప్పందం ప్రకారం టాటా ప్లేలోని మిగతా 30 శాతం వాటాలనూ టాటా సన్స్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో టాటా ప్లే పూర్తిగా టాటా సన్స్ అనుబంధ సంస్థగా మారిపోనున్నది.

# ఐఆర్‌సిటిసి అందిస్తోన్న ఒడిశా టూర్ ప్యాకేజీ వివరాలివే..!





ఒడిశాలో ప్రసిద్ధిచెందిన ప్రదేశాలు చాలానే ఉన్నాయి. ఇక, ఇందులో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. ఒడిశా రాష్ట్రంలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను చూడాలనుకునేవారికి ఐఆర్‌సిటిసి ఓ సరికొత్త టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ టూర్ ప్యాకేజీ మొత్తం మూడు రోజులు ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో ఉంటుంది.ఈ ప్యాకేజీలో భాగంగా ఇందులో ప్రముఖ దేవాలయాలు కోణార్క్, పూరి సందర్శన, చిలికా లేక్, బీచ్‌లను సందర్శించేయొచ్చు. ఇక, ఈ ప్యాకేజీ ఎక్సోటిక్ ఒడిశా పేరిట ప్రారంభమైంది. 10760 రూపాయలతో ఈ టూర్ ప్యాకేజీ ప్రారంభమవుతుంది. ప్రతి రోజూ ఈ టూర్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకుందాం పదండి..టూర్ ప్యాకేజీ వివరాలు..ఒక్కో వ్యక్తి ధర (ఒకటి నుంచి ముగ్గురు వ్యక్తులు)సింగిల్ ఆక్యుపెన్సీ రూ.26870 చెల్లించాల్సి ఉంటుంది. డబుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.14365 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ కీ రూ.10655 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.7005 చెల్లించాలి. చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.5630 చెల్లించాల్సి ఉంటుంది.ఒక్కో వ్యక్తి ధర (నలుగురు నుండి ఆరుగురు వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.12200 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ రూ.10760గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ. 3645 చెల్లించాల్సి ఉంటుంది. చైల్డ్ వితవుట్ బెడ్(5-11 ) రూ.3645 చెల్లించాలి.ఒక్కో వ్యక్తికి టిక్కెట్ వివరాలు... (07 నుండి పది మంది వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.11450 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.10005 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.3460 చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.3460 చెల్లించాల్సి ఉంటుంది.మూడు రోజుల టూర్ షెడ్యూల్..ఈ టూర్‌లో భాగంగా మొదటి రోజు ఉదయం భువనేశ్వర్ విమానాశ్రయం/రైల్వే స్టేషన్ నుంచి పర్యాటకులను పికప్ చేసుకుని కోణార్క్ మీదుగా పూరికి బయలుదేరుతారు. అనంతరం అక్కడ కోణార్క్ సూర్య దేవాలయం, చంద్ర భాగ బీచ్ వంటి ప్రదేశాల సందర్శన ఉంటుంది. ప్రయాణికుల సొంత ఖర్చుతోనే మధ్యాహ్న భోజనం చేయాల్సి ఉంటుంది. అనంతరం పూరీకి వెళ్లి హోటల్‌లో డ్రాప్ చేయాల్సి ఉంటుంది. రాత్రి భోజనం, స్టేయింగ్ అక్కడే హోటల్‌లో ఉంటుంది. ఇక, రెండో రోజు పర్యటనలో భాగంగా ఉదయం అల్పాహారం ముగించుకుని పూరి జగన్నాథ ఆలయ దర్శనానికి బయలుదేరాల్సి ఉంటుంది. అనంతరం చిలికా సరస్సును సందర్శిస్తారు. సతపద వద్ద సీ మౌత్ వరకు బోట్ రైడ్ ఉంటుంది.ఈ బోటి రైడ్‌కయ్యే ఖర్చులు ప్రయాణికులే చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇక, అక్కడినుండి తిరుగు ప్రయాణంలో అలర్నాథ్ ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం పూరీకి తిరిగి వెళ్లి హోటల్ కు చేరుకుంటారు. ఆ మరుసటి రోజు (మూడోరోజు) ఉదయం టిఫిన్ చేసి హోటల్‌లో చెక్ అవుట్ చేస్తారు. బ్రేక్ ఫాస్ట్ తర్వాత హోటల్ నుంచి చెక్-అవుట్ చేస్తారు. భువనేశ్వర్ పట్టణ టూర్ ఉంటుంది.ధౌళి స్థూపం, లింగరాజ్ ఆలయం, ఉదయగిరి, ఖండగిరి గుహలు, ముక్తేశ్వరాలయ సందర్శన ఉంటుంది. ఆ తర్వాత భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్ లేదా రైల్వే స్టేషన్‌లో పర్యాటకులను డ్రాప్ చేస్తారు. దీంతో ఈ టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. ప్రయాణికులు ఇతర పూర్తి సమాచారం కోసంఒడిశా టూర్ ప్యాకేజీ బుక్కింగ్ అధికారికి వెబ్‌సైట్‌ను

## ఈ పత్రాన్ని కలిగి ఉంటే మీరు "ఆయుష్మాన్ కార్డ్" పొందుతారు: రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స!




దల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల కింద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నాయి.నిరుపేదలకు ఈ పథకాలు అందజేయాలనేది ప్రభుత్వ సంకల్పం.ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన-ముఖ్యమంత్రి యోజన ఈ పథకాలలో ఒకటి. దీని కింద ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తారు. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు, ప్రజలు ఆయుష్మాన్ కార్డును పొందాలి, దీనికి అర్హత అవసరం. ఆయుష్మాన్ కార్డ్‌కు ఎవరు అర్హులు అనే సమాచారం ఇక్కడ ఉంది.ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ముఖ్యమంత్రి యోజన వంటి వాటిని తీసుకోండి. మీరు ఈ హెల్త్ ప్లాన్‌లో చేరడం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను సద్వినియోగం చేసుకోవాలంటే, ముందుగా మీరు దీనికి అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. కాబట్టి ఈ పథకం యొక్క అర్హత జాబితా గురించి తెలుసుకుందాం.మీ వద్ద ఈ పత్రాలు ఉంటే ఈరోజే ఆయుష్మాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోండికార్డ్ హోల్డర్లుఅసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారుదినసరి కూలీగా పనిచేస్తున్న ప్రజలుగ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలునిరాశ్రయులైన లేదా గిరిజన ప్రజలుషెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన వ్యక్తులుకుటుంబంలో వికలాంగులు ఉన్నవారు అర్హులు.ఎలా దరఖాస్తు చేయాలి?అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చుఇక్కడకు వెళ్లడం ద్వారా, మీ అర్హత తనిఖీ చేయబడుతుంది మరియు మీకు సంబంధించిన పత్రాలు ధృవీకరించబడతాయిఅప్పుడు పరీక్ష సరైనదని తేలినప్పుడు, దరఖాస్తు చేయబడుతుంది.ఆయుష్మాన్ భారత్ యోజన కింద లభించే ప్రయోజనాలు, అర్హులైన మరియు ఆయుష్మాన్ కార్డు హోల్డర్ల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్డు ద్వారా మీరు ఆయుష్మాన్ యోజన కింద నమోదిత ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు.

# తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజులు వర్షాలే- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలుగురాష్ట్రాల్లో రాజకీయ వేడితోపాటు సూర్యుడి వేడి కూడా తగ్గింది. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది.మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్లో వాతావరణం ఎలా ఉంటుంది?రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి.గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది.తిరుమలలో కుండపోత...తిరుమలలో కుండపోత వాన వెంకటేశ్వర స్వామి భక్తులను ఇబ్బంది పెట్టింది. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. అప్పటి వరకు ఉక్కపోతతో అల్లాడిపోయిన భక్తులు ఒక్కసారిగా చల్లటి వాతావరణం ఆవరించడంతో ఉపశమనం పొందారు.తెలంగాణలో వెదర్ చూస్తే...మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.






# ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం

త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి.

హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అං గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

RX 100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి.

100', 'మహాసముద్రం' లాంటి ఇంటెన్స్, రా సినిమాలు తీయడంలో దర్శకుడు అజయ్ భూపతిది ప్రత్యేక శైలి. ఆయన ఇప్పుడు తన నాలుగో సినిమా 4 కోసం ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ కొద్ది వారాల క్రితమే ప్రకటించినా, అసలు సస్పెన్స్ మాత్రం హీరో, హీరోయిన్ల గురించే నడిచింది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు తెరదించుతూ, టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ఇద్దరు క్రేజీ స్టార్ కిడ్స్‌ను మేకర్స్ అధికారికంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా థడానీని స్వాగతిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈమె 90ల నాటి స్టార్ హీరోయిన్ రవీనా టాండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ థడానీల కుమార్తె. ఇప్పటికే 'ఆజాద్' అనే హిందీ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రషా, ఉయ్ అమ్మా పాటతో సోషల్ మీడియాను షేక్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో రషా ఒక బైక్‌పై చాలా స్టైలిష్, రగ్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఇక ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతున్న హీరోది కూడా ఇండస్ట్రీలో చాలా పెద్ద బ్యాక్‌గ్రౌండ్. సూపర్ స్టార్ కృష్ణ గారి మనవడు, దివంగత రమేష్ బాబు గారి కుమారుడు అయిన జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఇలా ఘట్టమనేని మూడో తరం వారసుడు, రవీనా టాండన్ కూతురు కలిసి నటిస్తుండటం ఈ ప్రాజెక్ట్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రాన్ని తన మార్క్ స్టైల్‌లో ప్లాన్ చేశారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరి అని కొండల నడుమ చాలా సహజంగా సాగుతుందని చిత్ర బృందం తెలిపింది. ముఖ్యంగా, తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలను చాలా బలంగా రాసుకునే అజయ్ భూపతి, ఈ సినిమాలో కూడా రషా థడానీ కోసం ఒక పవర్‌ఫుల్, ఇంటెన్స్ రోల్‌ను సిద్ధం చేశారని సమాచారం. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ భారీ డెబ్యూ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్‌లోని ఇద్దరు దిగ్గజ నిర్మాతల అండ దొరికింది. లెజెండరీ ప్రొడ్యూసర్ సి. అశ్విని దత్ (వైజయంతీ మూవీస్) ఈ చిత్రాన్ని సమర్పిస్తుండగా, 'చందమామ కథలు' బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్ చూస్తుంటే, ఇది డెబ్యూ సినిమా అయినా నిర్మాణ విలువలు ఏమాత్రం తగ్గకుండా భారీగా ఉండనున్నాయి. ఈ కొత్తతరం ప్రేమకథ రెగ్యులర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. సినిమా అసలు టైటిల్‌ను, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక స్టార్ కిడ్స్, స్టార్ డైరెక్టర్, స్టార్ ప్రొడ్యూసర్స్ కలయికలో వస్తున్న ఈ సినిమా రాబోయే అప్డేట్స్ తో ఎలాంటి హైప్ ని క్రియేట్ చేస్తుందో చూడాలి.

# నాగార్జున ఫ్యామిలీ మెంబెర్ డిజిటల్ అరెస్ట్.. కింగ్ షాకింగ్ కామెంట్స్!





పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నేపథ్యంలో సినీపెద్దలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్టార్ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ నిర్వాహకుడి వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సైట్ వెనకున్న మాస్టర్ మైండ్ ఇమ్మడి రవి వద్ద ఉన్న హార్డ్ డిస్క్ లో సుమారు 21 వేల సినిమాలు ఉన్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించడం షాకింగ్ గా మారింది. అనంతరం అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? ఈ సందర్భంగా... ఐబొమ్మతో సినిమా పైరసీ అనేది కేవలం రూ.20 కోట్ల కోసం చేసిన పని కాదని.. దీని వెనుక అంతర్జాతీయ రాకెట్, అంతర్జాతీయ మోసం ఉందని తెలిపారు. అతని వద్ద 50 లక్షల మంది సబ్ స్క్రైబర్స్ ఉన్నారని సీపీ సజ్జనార్ తెలిపారని.. అంటే వారందరి పర్సనల్ డేటా పూర్తిగా వాళ్ల వద్ద ఉన్నట్లేనని అన్నారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరిగిన షాకింగ్ విషయాన్ని పంచుకున్నారు. ఇందులో భాగంగా... సుమారు ఆరేడు నెలల క్రితం తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆల్ మోస్ట్ రెండు రోజులు డిజిటల్ అరెస్ట్ చేశారని నాగార్జున తెలిపారు. దీని వెనుకున్న వ్యవస్థ పక్కాగా పని చేస్తుందని.. ఇందులో తొలుత ట్రాప్ చేస్తారని, బలహీనతలు తెలుసుకుంటారని.. ఈ క్రమంలో క్రెడిట్ కార్డ్ వివరాలతో పాటు అన్ని వివరాలు సంపాదిస్తారని అన్నారు. పైరసీ లో సినిమాలు చూపించడం అనేది బిగ్ ట్రాప్ అని తెలిపారు. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! తన ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ కీ ఈ సమస్య ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించినట్లు నాగార్జున తెలిపారు. దీంతో పోలీసులు లైన్ లోకి రాగానే.. డిజిటల్ అరెస్ట్ కు ప్రయత్నించినవాళ్లు వెంటనే మాయమైపోయారని అన్నారు. అయితే, తర్వాత వాళ్లను ట్రేస్ చేయడం కుదరలేదని.. వాళ్లు అంత పగడ్బందీగా ఉన్నారని నాగ్ వివరించారు. పైరసీ సినిమా వెబ్ సైట్ నిర్వాహకులు.. జనాలకు ఏదో ఉచితంగా సినిమాలు చూపించాలని కాదని, దీని వెనుక బిగ్ ప్లాన్ ఉంటుందని, ఇందులో భాగంగా వేల కోట్ల రూపాయలు సంపాదన లక్ష్యం ఉంటుందని, ఇమ్మడి రవి వద్ద దొరికిన రూ.3 కోట్లు వాళ్ల సంపాదనలో 'చిల్లర' అని నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆంధ్ర కింగ్ తాలూకా.. రామ్ కాన్ఫిడెన్స్ ఏ లెవెల్లో ఉందంటే..




'ఇస్మార్ట్ శంకర్' తర్వాత రామ్ పోతినేని నుంచి వస్తున్న ప్రతీ సినిమాపై అంచనాలు భారీగానే పెరుగుతున్నాయి. ఎందుకంటే అతను ప్రతీ సినిమాతో కొత్త తరహా ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేస్తున్నాడు. అందుకే ఈసారి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమాపై కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. బడా హిట్స్ అందించిన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమా కావడంతో, 'ఆంధ్ర కింగ్ తాలూకా'పై ట్రేడ్ వర్గాల్లో సైతం గట్టి బజ్ నడుస్తోంది. ఇది రొటీన్ మసాలా సినిమా కాదు, "బయోపిక్ ఆఫ్ ఎ ఫ్యాన్" (ఒక అభిమాని బయోపిక్) అనే కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా ఔట్‌పుట్‌పై హీరో రామ్, నిర్మాతలు ఎంత నమ్మకంతో ఉన్నారంటే, ముందుగా ప్రకటించిన నవంబర్ 28కి బదులుగా, ఒక రోజు ముందే.. అంటే నవంబర్ 27నే సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రామ్ ఫైనల్ కాపీ చూసుకున్నాడట. ఎక్కడ బోర్ కొట్టకుండా పర్ఫెక్ట్ టైమింగ్ లో సినిమా కొనసాగుతుందట. ఇక ఈసారి హిట్టు గ్యారెంటి అనే నమ్మకంతో రామ్ ఉన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కాన్ఫిడెంట్ వచ్చాకనే అనుకున్న డేట్ కంటే ముందుగానే సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! ఈ నమ్మకానికి తగ్గట్టే, వివేక్ మెర్విన్ అందించిన పాటలు కూడా ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రామ్, మైత్రీ సంస్థల ఇంతటి నమ్మకానికి అసలు కారణం దర్శకుడు మహేష్ బాబు పి అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఆయన రాసుకున్న ఈ అభిమాని బయోపిక్ కథ, భారతీయ సినిమాలో మునుపెన్నడూ చూడని విధంగా చాలా కొత్తగా ఉందట. దర్శకుడు మహేష్ బాబు ఈ యూనిక్ పాయింట్‌ను అద్భుతంగా డీల్ చేశారని, అందుకే రామ్ ఈ ప్రాజెక్ట్‌ను అంతగా నమ్మాడని తెలుస్తోంది. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? ఈ సినిమా కేవలం రామ్ ఇమేజ్‌పైనే కాకుండా, కథనంపై బలంగా ఆధారపడి ఉంటుందని సమాచారం. "ప్రేక్షకులు ఈ సినిమాలో తమను తాము చూసుకుంటారు" అని మైత్రీ మూవీ మేకర్స్ చెబుతుండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వినూత్న కథకు కన్నడ స్టార్ ఉపేంద్ర లాంటి పవర్‌ఫుల్ యాక్టర్ కీలక పాత్రలో నటించడం సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. సాంకేతికంగా కూడా ఈ సినిమాకు టాప్ టీమ్ పనిచేసింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ దీనికి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇప్పటికే పాటలతో హైప్ తెచ్చిన టీమ్, నవంబర్ 18న కర్నూలులో భారీ ఎత్తున పబ్లిక్ ఈవెంట్ నిర్వహించి ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఏదేమైనా సరికొత్త కాన్సెప్ట్ లో నెవ్వర్ బిఫోర్ అనే కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలుకా మంచి హైప్ క్రియేట్ చేసుకుంటోంది. ఇక నవంబర్ 27న రాబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతిని ఇస్తుందో చూడాలి.



# వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా!

మాస్ ఇమేజ్ ఉన్న రవితేజ భర్తమహాశయులు లాంటి కాన్సెప్ట్ లో నటిస్తుండటంతో? కథలో రాజా పాత్ర ఎలా ఉంటుంది? అన్నది అందరిలోనూ ఓ సస్పెన్స్. ఈ కథను డీల్ చేస్తోన్న కిషోర్ తిరుమల సెన్సిబుల్ డైరెక్టర్. ఎలాంటి పాయింట్ అయినా సున్నితంగా అందంగా చెప్పడం అతడి ప్రత్యేకత. డిజాస్టర్ అనే సినిమా ఇంత వరకూ అతడి ఖాతాలో లేదు. భర్త మహాశయులు అనే టైటిల్ ని బట్టే ఇదో ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. కానీ అందులో కిషోర్ మార్క్ తప్పని సరి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ సినిమా రవితేజ మాస్ యాంగిల్ కి కాస్త దూరం జరిగి పని చేస్తున్నాడా? అన్న సందేహం అందరిలో ఉంది. ప్రభాస్ కొత్త లుక్స్.. దేనికోసం? వరుస ఫ్లాప్ ల పరంపరలో భర్తమహాశయులు ఉపశమనం ఇస్తుందనే అంచనాలు ఉన్నాయి. రిలీజ్ కు ముందు దీన్ని ఓ పాజిటివ్ సైన్ గాచెప్పొచ్చు. ఇదే పరంపరలో మరో క్లాసిక్ డైరెక్టర్ రవితేజకు జత అయ్యాడు. అతడే శివ నిర్వాణ. ఇద్దరి కాంబినేషన్ లో ఓ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కుతుందంటూ ప్రచారం మొదలైంది. క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజకు కొత్తేం కాదు. ఇప్పటికే ఈ జానర్ లో చాలా సినిమాలు చేసాడు. కానీ శివ నిర్వాణకు మాత్రం కొత్త ప్రయత్నమనే చెప్పాలి. హనీ రోజ్ 'రాహేలు' ట్రైలర్.. చీకట్లో ఎరుపెక్కిన కళ్ళు వెతకాలి..! ఇంత వరకూ శివ కేవలం క్లాసిక్ లవ్ స్టోరీలు మాత్రమే డీల్ చేసాడు. తన ప్రేమ కథని తెలివిగా ఎమోషన్ తో ప్రేక్షకులకు కనెక్ట్ చేసాడు. ఖుషీ సహా అదే ప్యాట్రన్ లో సాగినా డివైడ్ టాక్ తో బయట పడింది. నానితో టక్ జగదీష్ అంటూ యక్షన్ డ్రామా ప్రయత్నించాడు కానీ ఫలించలేదు. ఈ జానర్ శికు పూర్తిగా కొత్త. మరి క్రైమ్ థ్రిల్లర్లలో ఆరితేరిన రవితేజను శివ ఎంత కొత్తగా చూపిస్తాడు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. క్రైమ్ థ్రిల్లర్ జానర్లు ఆడియన్స్ కొత్తేం కాదు. సస్పెన్స్ థ్రిల్లర్స్, ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలకు ఈ మధ్య కాలంలో ట్రెండింగ్ సబ్జెక్ట్ లుగా మారాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? వాస్తవ సంఘటనల స్పూర్తితో కథలు అల్లి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేస్తున్నారు.క్రైమ్ జానర్లో ప్రేక్షకులకు వీలైనంత కొత్త అనుభూతిని పంచడం కోసం రైటర్స్ కం మేకర్స్ ఎంతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. మరి రవితేజ కోసం శివ రాసిన క్రైమ్ థ్రిల్లర్ ఎంత కొత్తగా ఉంటుంది? క్రైమ్ కథల్లో శివ ఎంత ఇన్నో వేటివ్ గా ఉన్నాడు? అన్నది చూడాలి. అలాగే క్రైమ్ థ్రిల్లర్ అంటే రవితేజ మార్క్ యాక్షన్ ఎలివేషన్ ఎలాగూ ఉంటుంది. కిషోర్ ప్లేవర్ నుంచి బయటకు రాగేనే రాజా వెంటనే మళ్లీ ఓల్డ్ గెటప్ లోకి ఎక్కిపోతాడు.




ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి పైరసీ చేసిన వేలాది సినిమాల హార్డ్ డిస్క్ లను మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున లకు చూపిస్తున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్..



# సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!

**కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్.**

మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో హీరామండి: ది డైమండ్ బజార్ లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. వాళ్లిద్దరి మధ్యలో రాజా మళ్లీ మొదటికా! సీక్వెల్ సన్నాహాల్లో సంజయ్ లీలా భన్సాలీ: కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి. గోపీచంద్ ఎగ్జిట్ తో అతడొచ్చాడా? సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా హీరామండి కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు. రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు! ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. హీరామండి లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co